TELTEL/2021/81079
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శుక్రవారం , ఏప్రిల్ 01, 2024 సంపుటి : 4 సంచిక : 172 వెల : రూ. 6.00 పేజీలు : 09
హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDHRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

## టికెట్ రద్దయితే.. రైల్వేకు పండగే



2022-23 సంవత్సరంలో టికెట్ క్యాన్సిలేషన్, క్లర్కేజ్ చార్జీల ద్వారా రూ. 2,109.74 కోట్ల ఆదాయం వచ్చిందని రైల్వే బోర్డు వెల్లడించింది. అదేవిధంగా 2023 ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకూ రూ. 1,762.62 కోట్లు జమ అయింది. అంటే గతేడాదితో పోలిస్తే.. 2023-24లోనూ పూర్తి లెక్కలు తేలాక రూ. 2,200 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## కవిత అరెస్టు అక్రమం

- నిబంధనలకు విరుద్ధంగా సీబీఐ చర్యలు
- న్యాయస్థానాల ఆదేశాలను పాటించలేదు
- సమాచారం ఇవ్వకుండా అరెస్టు చేశారు
- ప్రతివాదులుగా నోటీసులూ ఇవ్వలేదు
- కోర్టులో కవిత తరఫు న్యాయవాది వాదన



**అక్షర విజేత ఢిల్లీ :**
ప్రస్తుతం తీహార్ జైలులో కస్టడీలో ఉన్న కవితను సీబీఐ గురువారం అరెస్టు చేసింది. ఐపీసీ 477, 120(అ), పీసీ చట్టం 7 సెక్షన్ల ప్రకారం ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఆమెను శుక్రవారం ట్రయల్ కోర్టులో హాజరుపర్చనుంది. కాగా కవితను సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ ఆమె తరఫు న్యాయవాది మోహిత్‌రావు గురువారం రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రంజాన్ సెలవు దినం కావడం, ఈ కేసుకు సంబంధించిన సమాచారం లేదని ప్రతివాదులు చెప్పడంతో ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ సాధ్యం కాదని కోర్టు తెలిపింది. రెగ్యులర్ కోర్టులోనే ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించింది.

(- మిగిలినది 2వ పేజీలో )

## ఆ రాష్ట్రాల్లో క్లీన్‌స్వీప్ ఈసారి కష్టమే



**అక్షర విజేత ఇంటర్నెట్ డెస్క్:**
లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకోవాలన్న కమలనాథుల కల నెరవేరాలంటే యూపీ, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలు దానికి గండి కొట్టబోతున్నాయా? అంతేకాదు అధికారంలోకి రావాలంటే అవసరమైన 270 స్థానాలకు ఈ రాష్ట్రాలే కీలకం కానున్నాయి. ముఖ్యంగా కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా యూపీలోని 80 స్థానాల్లో గెలుపోటములు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. 2014లో ఎన్నికల్లో బీజేపీ యూపీలో 42.63 శాతం ఓట్లతో 71 స్థానాలు గెలుచుకున్నది. 2019లో 49.97 శాతానికి ఓట్లు పెరిగినా 9 స్థానాలు తగ్గి 62 కి పడిపోయింది. అప్పుడు ఎస్పీ-బీఎస్పీ కలిసి పోటీ చేశాయి.

(- మిగిలినది 2వ పేజీలో )

## జగన్ బాటలో రేవంత్



**తెలంగాణ అక్షర విజేత :**
ఏపీలో వాలంటీర్ల చుట్టూ రాజకీయం నడుస్తూనే ఉంది. ప్రతి 50 ఇళ్ల కు ఒక వాలంటీర్ చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసి , ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను జగన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలతో పాటు వృద్ధులకు , వితంతువులకు , వికలాంగులకు పెన్షన్లు వారి ఇళ్ల వద్దకే అందించే ఏర్పాటు చేశారు.

(- మిగిలినది 2వ పేజీలో )

## కారు పార్టీకి కేకే షాక్.. కాంగ్రెస్‌లో చేరనున్న బీఆరెస్ సెక్రటరీ జనరల్

- ఆయన బాటలోనే మాజీ మంత్రి ఐకే రెడ్డి
- 30న కాంగ్రెస్‌లో చేరనున్న విజయలక్ష్మి
- పదిమంది కార్పొరేటర్లు కూడా?
- 84 ఏళ్ల వయసులో సొంతపార్టీలోకి
- ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన కేకే
- బీఆరెస్‌లో పదవులు, ప్రాధాన్యం ఇచ్చా
- అయినా పార్టీ నుంచి వెళ్లిపోతారా?
- అసహనం వ్యక్తం చేసిన గులాబీ బాస్
- సాకులు చెప్పొద్దంటూ కటువు వ్యాఖ్య
- భేటీ నుంచి మధ్యలోనే వెళ్లిపోయిన కేకే?
- తెలంగాణ కోసమే బీఆర్ఎస్‌లో చేరా
- కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ ఇచ్చింది
- పుట్టింది, పెరిగింది కాంగ్రెస్‌లోనే
- ఆ పార్టీలోనే చనిపోవాలని ఉంది
- కేశవరావు కీలక వ్యాఖ్యలు





**అక్షర విజేత :**
హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి షాక్ నుంచి ఇంకా కోలుకోని బీఆరెస్‌కు ఆ పార్టీ సెక్రటరీ జనరల్, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు మరో షాక్ ఇచ్చారు. 84 ఏళ్ల వయసులో తిరిగి సొంతగూటికి వెళ్లబోతున్నట్టు ప్రకటించారు. తనతోపాటు మాజీ మంత్రి ఇందకరణ్ రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు వెల్లడించారు. కేశవరావు తిరిగి కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. గురువారం ఎర్రవెల్లి ఫాం హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి, బీఆరెస్ అధినేత కే చంద్రశేఖర్‌రావును తన కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని వెంటబెట్టుకుని వెళ్లి కేకే కలిశారు. కేసీఆర్‌తో చర్చించిన అనంతరం తన నివాసానికి చేరుకున్న కేకే మీడియాతో మాట్లాడుతూ ఇన్నాళ్లు బీఆరెస్‌లో కార్యకర్తలు, నాయకులు చాలా బాగా సహకరించారని చెప్పారు. ఈ పదేళ్ల

(- మిగిలినది 2వ పేజీలో )

## సోషల్ మత్తులో యువత చిత్తు

- స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాతో మానసిక అనారోగ్యం
- కౌమారదశలో ఉన్న వారిలోనూ తీవ్ర ప్రభావం
- అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్ అధ్యయనాల్లో వెల్లడి



**అక్షర విజేత :**
లండన్, ఏప్రిల్ 11: సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్‌ల వినియోగం యువతలో మానసిక అనారోగ్యానికి కారణమవుతున్నదని అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్‌లో జరిపిన పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా కౌమారదశలో ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు వాడటం, సోషల్ మీడియా యాప్‌లను వినియోగించడం వారి మానసిక స్థితిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ చేసిన ఒక అధ్యయనంలో బ్రిటన్‌లోని యువత మానసిక అనారోగ్యంతో సతమతమవుతున్నారని తేలింది. ఆస్ట్రేలియాలోనూ గత రెండు దశాబ్దాలుగా యువతలో మానసిక ఆందోళన పెరిగిపోతున్నదని మరో అధ్యయనంలో తేలింది. 16 ఏండ్ల నుంచి 24 ఏండ్ల మధ్య వయసు గల జనరేషన్ జెడ్‌గా పిలిచే యువతను పరిశీలించగా 40 శాతం మంది గత ఏడాదిలో ఒక్కసారైనా మానసిక సమస్యలను ఎదుర్కొన్నట్టు వెల్లడైంది.

11 నుంచి 14 ఏండ్ల మధ్య కౌమారదశలో ఉన్న 6,639 మంది పిల్లలను పరిశీలించగా 16 శాతం మంది ఆందోళన, 17 శాతం మంది నిరాశ, 14 శాతం మంది అధిక మానసిక క్షోభను అనుభవిస్తున్నట్టు తేలింది. 2022 నాటికే ఆస్ట్రేలియాలో పదేండ్ల వయసు వచ్చే నాటికి 93 శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు వాడుతున్నట్టు లెక్కలు చెప్తున్నాయి. పిల్లల్లో మానసిక సమస్యలకు స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా ప్రధాన కారణంగా పరిశోధకులు భావిస్తున్నారు.

**స్మార్ట్‌ఫోన్ వినియోగంపై పరిమితులు**

ఎదిగే పిల్లలపై స్మార్ట్‌ఫోన్‌లు చూపిస్తున్న దుష్ప్రభావాలపై ఇప్పటికే ఐరాస హెచ్చరిస్తున్నది. పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్‌ల వినియోగాన్ని నిషేధించాలని సూచించింది. పిల్లల మానసిక ఆరోగ్యంపై స్మార్ట్‌ఫోన్‌లు చూపిస్తున్న ప్రభావాన్ని గుర్తించిన ఆస్ట్రేలియా ఇప్పుడు తరగతి గదుల్లో స్మార్ట్‌ఫోన్‌ల వాడకాన్ని నిషేధించింది. అమెరికాలోని ఫ్లోరిడాలోనూ 14 ఏండ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా చట్టం చేసింది. 14, 15 ఏండ్ల పిల్లలు వాడాలంటే తల్లిదండ్రుల అనుమతిని తప్పనిసరి చేసింది.

## సీఏఏ, ఎన్నార్సీ, యూసీసీని అనుమతించేది లేదు

-తేల్చిచెప్పిన బెంగాల్ సీఎం



**అక్షర విజేత :**
కోల్‌కతా, ఏప్రిల్ 11: దేశ పౌరులను ఇబ్బందులకు గురిచేసేలా కేంద్రం తెచ్చిన చట్టాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి మండిపడ్డారు. తమ రాష్ట్రంలో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ), సీఏఏలను ఎట్టిపరిస్థితుల్లో అమలు చేయనివ్వనని హామీనిచ్చారు. వీటిని బలవంతంగా అమలు చేసేందుకు తాము అంగీకరించబోమని అన్నారు. ఈద్-ఉల్-ఫితర్‌ను పురస్కరించుకుని గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ..దర్యాప్తు సంస్థల ద్వారా ప్రజలను, విపక్షాలను భయపెట్టడానికి కేంద్రం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. వివిధ మతాలకు చెందిన వారి మధ్య సోదరభావం వెల్లివిరుస్తుండటం వల్లే ప్రజలు శాంతంగా జీవిస్తున్నారన్నారు. తాను బతికున్నంత వరకు మీకెలాంటి హాని కలగనీయనని బెనర్జీ హామీ ఇచ్చారు.

## యూకే వీసా సోదాల్లో 12 మంది భారతీయుల అరెస్ట్

-అక్రమ వలసలపై బ్రిటన్ ఉక్కుపాదం




**అక్షర విజేత :**
లండన్, ఏప్రిల్ 11: బ్రిటన్‌లోని పరుపులు, కేక్ పరిశ్రమల్లో అక్రమంగా పనిచేస్తున్న 12 మంది భారతీయులను ఆ దేశ ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. వెస్ట్ మిడ్‌ల్యాండ్స్ ప్రాంతంలో నిర్వహించిన సోదాల్లో వీరిని అరెస్ట్ చేసినట్టు యూకే హోం శాఖ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. 'కేక్ ఫ్యాక్టరీలో అరెస్టయిన నలుగురు భారతీయులు వీసా నిబంధనలను ఉల్లంఘించారు. మొత్తం నిందితుల్లో నలుగురిని దేశం నుంచి బహిష్కరించడమా లేదా ఇండియాకు తిప్పి పంపడమా అనే విషయమై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మిగతా 8 మందికి క్రమం తప్పకుండా హోం శాఖ ఆఫీసులో రిపోర్ట్ చేయాలనే నిబంధన మీద బెయిల్ ఇచ్చాం' అని హోం శాఖ తెలిపింది. భారతీయులతో అక్రమంగా పని చేయించుకుంటున్న ఫ్యాక్టరీలకు జరిమానాలు విధిస్తామని అధికారులు తెలిపారు. చట్ట విరుద్ధంగా పని చేయడం స్థానిక సమాజాలకు హాని కలిగిస్తుందని.. తాజా అరెస్టులు ఫ్యాక్టరీ యజమానులకు హెచ్చరికలు పంపుతాయని అధికారులు తెలిపారు. అక్రమ వలసదారులను అరికట్టాలని సునాక్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో విదేశీయులకు వీసా నిబంధనలు సైతం కఠినతరం చేశారు.

## కాశీ ఆలయంలో పోలీసులకు ధోతీ-కుర్తా యూనిఫాం



కాశీ విశ్వనాథుడి ఆలయంలో పోలీసులు ఇకపై ఖాకీ యూనిఫాంకు బదులు ధోతీల్లో కనిపించనున్నారు. భక్తులకు మరింత అనువైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేలా ఖాకీ దుస్తులకు పోలీసు ఉన్నతాధికారులు స్వస్థి పలికారు. ఇందులో భాగంగా పురుషులు ధోతీ, షాల్, మహిళా పోలీసుల సల్వార్ కుర్తాలను యూనిఫాంగా ధరించనున్నారు. భక్తులతో స్నేహపూర్వకంగా ఎలా నడుచుకోవాలనే విషయంలో పోలీసులకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

అక్షర విజేత
శుక్రవారం, ఏప్రిల్ 12, 2024

# ఆ రాష్ట్రాల్లో క్లీన్‌స్వీప్ ఈసారి కష్టమే

దీంతో ఆ ప్రభావం బీజేపీ ఓటు బ్యాంకుపై పడింది. ఈసారి ఎన్నికల్లో ఎస్పీ-కాంగ్రెస్‌లో కలిసి పోటీ చేస్తున్నాయి. బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తున్నది. దీంతో బీజేపీ ఈసారి యూపీలో గట్టిపోటీని ఎదుర్కోబోతున్నది. దీనికితోడు 2019లో మోడీ హవాతో దేశవ్యాప్తంగా బీజేపీ గెలిచిన 303 స్థానాల్లో 230 స్థానాల్లో లక్షకు పైగా మెజారిటీ వచ్చింది. ఈ సమయంలోనే 50 వేల నుంచి లక్ష వరకు మెజారిటీతో బైటపడిన వివిధ రాష్ట్రాల్లో 37 మంది సిట్టింగ్ స్థానాలను నిలబెట్టుకోవడం కాషాయపార్టీ ముందున్న సవాల్.

ఇందులో 13 స్థానాలు యూపీలోనే ఉండటం గమనార్హం. అందుకే బీజేపీ ఆర్ఎల్‌డీని కలుపుకున్నది. గడిచిన మూడు నెలల కాలంలో వివిధ పార్టీల నుంచి 14 మంది ఎంపీలు, ఐదుగురు మాజీ ఎంపీలు, 14 మంది ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. చేరారు అనేకంటే చేర్చుకున్నారు అంటే అతిశయోక్తి కాదేమో. మార్చి 31 వరకు ఆపార్టీ ప్రకటించిన లోక్‌సభ అభ్యర్థుల జాబితాల్లో 25 మందికి అవకాశం దక్కింది. వీళ్లలో కొంతమంది పార్టీలో చేరకముందే టికెట్ ఇచ్చింది అంటే బీజేపీ కోసం పార్టీ సిద్ధాంతాలే కాదు అన్నీ పక్కనపెట్టింది.

**గుజరాత్‌లో క్లీన్‌స్వీప్ కష్టమే**

2019లో 63.07 శాతం ఓట్లతో గుజరాత్‌లోని 2626 సీట్లను కైవసం చేసుకున్న బీజేపీకి ఈసారి కాంగ్రెస్-ఆప్‌ల కలయిక పెద్ద సవాల్‌గా మారింది. 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్‌లు విడివిడిగా పోటీ చేశాయి. ఈ రెండుపార్టీలకు కలిపి వచ్చిన 40.2 శాతం ఓట్లు కంటే అధికంగా బీజేపీకి 52.50 శాతం ఓట్లతో ఏకంగా 182 అసెంబ్లీ సీట్లలో 156 స్థానాల్లో గెలిచి రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్నది. కానీ అప్పటికి ఇప్పటికి పరిస్థితుల్లో మార్పు వచ్చిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గుజరాత్‌లోని 26 సీట్లలో కాంగ్రెస్ 24, ఆప్ 2 చోట్ల పోటీ చేస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో విడిగా పోటీ చేయడం వల్ల బీజేపీ లాభపడిందని ఇరుపార్టీల నేతలు భావించారు. ఈసారి తమ కూటమి ఓట్ల చీలికను నిలువరిస్తుందని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆప్ పోటీ చేస్తున్న భరూచ్, భావ్‌నగర్‌లో గెలుపు కోసం రెండు పార్టీల నేతలు కృషి చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పోటీ చేస్తున్న 24 స్థానాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలిపోకుండా మెజారిటీ స్థానాలు దక్కించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి. ముఖ్యంగా గుజరాత్‌లోని గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లోని నియోజకవర్గాలపై కాంగ్రెస్-ఆప్‌లు దృష్టి పెట్టాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేసింది. ఎస్టీ నియోజకర్గమైన డేడియాపాడాలో విజయం సాధించింది. ఈ నియోజకవర్గం ఆప్ పోటీ చేస్తున్న భరూచ్ పరిధిలోకి వస్తుంది. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర వీటి మీదుగానే సాగింది. ఈ పరిణామాలన్నీ కాషాయపార్టీని కలవరపెడుతున్నాయి. అయితే కాంగ్రెస్-ఆప్ కలయిక ప్రభావం ఉండబోదు అని పైకి చెబుతున్నా ఈసారి గత ఎన్నికల వలె క్లీన్ స్వీప్ కాదు 15పైగా సీట్లు గెలుచుకుంటే చాలు అన్న అభిప్రాయం బీజేపీ వర్గాల్లో వ్యక్తమౌతున్నట్టు సమాచారం.

**ఎడారి రాష్ట్రంలో ఎదురీత**

ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించి క్లీన్‌స్వీప్ చేసింది. 2014లో 2525 గెలుచుకున్నప్పుడు బీజేపీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది. 2019లో అధికారంలో లేకున్నా మోడీ ఛరిష్మాతో మరోసారి మొత్తం సీట్లను తన ఖాతలో వేసుకున్నది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వసుంధర రాజె పక్కపెట్టి అభ్యర్థుల ఎంపికను ప్రారంభించారు. దీంతో ఆ వ్యూహం బెడిసి కొడుతుందని తెలిసిన తర్వాత ఆమె ఇచ్చిన 70 మందికి పైగా అభ్యర్థులకు టికెట్లు ఇచ్చింది. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల్లో గట్టెక్కడం కోసమే అన్నది మోడీ-షాలు ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ పేరు ప్రకటించిన తర్వాత అర్థమైంది.

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాజె ఎక్కువగా కనిపించడం లేదు. సీఎం భజన్‌లాలే క్రియాశీలంగా పనిచేస్తున్నారు. ప్రతి నియెఓజకవర్గంలో 5 లక్షల మెజారిటీతో పాటు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రాజెకు అంతగా ప్రాధాన్యం ఇవ్వకుండా బీజేపీ చేస్తున్న ప్రయత్నం ఎంత వరకు ఫలిస్తుందో చూడాలి. అలాగే ఇక్కడ బీజేపీ-కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ లబ్ధి పొందడనికి ఇద్దరి మధ్య విభేదాలే కారణమని వాటిని పక్కనపెట్టి మాజీ సీఎం అశోక్ గెహ్లాట్‌తో పాటు సచిన్ పైలట్‌లు కాంగ్రెస్ గెలుపుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు.

చురు, ఝుంఝునపూ, కరౌలీ-ధౌల్‌పుర్, టోంక్-సవాయీ, మాధోపూర్,బాడ్ మేర్‌లలో కాంగ్రెస్ పార్టీ బీజేపీకి గట్టి పోటీ ఇస్తున్నది. వీటితో పాటు హనుమాన్ బేణీవాల్ నేతృత్వంలోని రాష్ట్రీ లోక్ తాంత్రిక్ పార్టీ ( ఆర్ఎల్‌పీ) నాగోర్‌లో పోటీ చేస్తున్నది. అక్కడ బేణివాల్‌కు మద్దతు ప్రకటించి అభ్యర్థిని నిలుపలేదు. బాంస్‌వాడా-దుంగాపూర్‌లో భారతీయ ఆదివాసీ పార్టీకి (బీఏపీ)కి కాంగ్రెస్ మద్దతు ఇస్తున్నది. బీజేపీ మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి దేశవ్యాప్తంగా చిన్న పార్టీలను కలుపుకుని వెళ్తున్నట్టే కాంగ్రెస్ అదే వ్యూహంతో ముందుకు వెళ్తున్నది. దీంతో బీజేపీ గత ఎన్నికల్లో గెలిచిన చోట్ల ఇప్పుడు ఎదురీదాల్సి వస్తున్నది. ఇట్లా యూపీ గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని (8062o2626o2525) 131 స్థానాల్లో 113 గెలుచుకున్నది. ఈసారి వాటి నిలబెట్టుకుంటేనే కేంద్రంలో అధికారానికి అవసరమైన మెజారిటీ సాధ్యమౌతుంది. అలాగే ఆ పార్టీ ఆశిస్తున్న 370 సీట్లు కూడా వీటితో ముడిపడి ఉన్నాయి. కానీ కొన్ని రోజులుగా బీజేపీలో మారిన రాజకీయ పరిస్థితులు కాషాయపార్టీకి కొత్త చిక్కులు తెచ్చి పెట్టడం ఖాయంగా కనిపిస్తున్నది.

యూపీలో బీజేపీ హిందుత్వవాదంతో పాటు ఓబీసీలోని ఉప కులాల ఓట్లను గంపగుత్తగా ఆ పార్టీ వైపు మళ్లించడంలో విజయవంతం అయ్యింది. అందుకే 2014లో 71, 2019లో 62 సీట్లను గెలుచుకోగలిగింది. కానీ హిందుత్వ వాదానికి వ్యతిరేకంగా ఎస్పీ అధినేత అఖిలేశ్‌యాదవ్ రైతులు, దళితులు, మైనారిటీల వాదనకు తోడు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని కుల గణన, రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తివేత, ఈడబ్ల్యూఎస్‌లో అన్నికులాలకు అవకాశం వంటి ప్రభావం చూపెట్టనున్నాయి.

# జగన్ బాటలో రేవంత్

ఈ వ్యవస్థ దేశవ్యాప్తంగా జగన్ కు ప్రశంసలు అందేలా చేశాయి. మొదట్లో టీడీపి , జనసేన పార్టీలు ఈ వాలంటరీ వ్యవస్థపై అనేక విమర్శలు చేశాయి. అయితే ఈ వ్యవస్థ జనాలకు బాగా కనెక్ట్ కావడం తో , టీడీపీ కూటమి పార్టీలు సైతం వాలంటీర్ వ్యవస్థను తాము అధికారంలోకి వచ్చినా కొనసాగిస్తామని , అంతేకాదు ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ఐదువేల గౌరవ వేతనాన్ని డబుల్ చేసి పదివేలు అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

ఇదిలా ఉంటే తెలంగాణలోనూ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత దాదాపు 36వేల మంది వాలంటీర్లను నియమించేందుకు రేవంత్ కసరత్తు చేస్తున్నారు.

దీనికి సంబంధించి పార్టీ కీలక నేతలతో చర్చిస్తున్నట్టు సమాచారం. వాలంటీర్ల నియామకం విషయంలో ఏపీ తరహాలో కాకుండా కొంత మార్పు చేర్పులు చేపట్టాలని రేవంత్ భావిస్తున్నారట. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాలను ప్రచారం చేయడమే కాకుండా లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లు, సంక్షేమ పథకాలను పంపిణీ చేయడం వంటి బాధ్యతలను అప్పగించబోతున్నారట.

ఈ వాలంటీర్లకు గౌరవ వేతనం ప్రభుత్వమే చెల్లించనుంది. రాబోయే లోక్ సభ ఎన్నికల తంతు ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో దీనిపై దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. ప్రతిభావంతులైన పార్టీ కార్యకర్తలను గుర్తించి, వారికి వాలంటీర్ ఉద్యోగాన్ని అప్పగించడం ద్వారా ప్రభుత్వం సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను అట్టడుగు స్థాయికి సులభంగా తీసుకువెళ్లవచ్చనే ఆలోచనతో రేవంత్ ఉన్నారట..దీనికి సంబంధించి త్వరలోనే కార్యాచరణను రూపొందించే ప్లాన్ లో రేవంత్ ఉన్నారు

# కారు పార్టీకి కేకే షాక్.. కాంగ్రెస్‌లో చేరనున్న బీఆరెస్ సెక్రటరీ జనరల్

కేసీఆర్ తనకు చాలా గౌరవం ఇచ్చారని కేకే తెలిపారు. తనకు కూడా కేసీఆర్‌పై ఎంతో గౌరవం ఉన్నదని చెప్పారు. ఈ భేటీలో పార్టీ అంతర్గత అంశాలపై చర్చించామని వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం కూడా చర్చకు వచ్చిందని కేకే తెలిపారు. కవితను అక్రమంగా అరెస్టు చేశారని కేకే విమర్శించారు. ఈ నెల 30న తాను, తన తండ్రి కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చెప్పారు. అధికార పార్టీలో ఉంటేనే పనులు జరుగుతాయని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు ఆమె స్పష్టం చేశారు.

**తీర్థయాత్రలకు వెళ్లినవారు తిరిగి ఇంటికే వస్తారు**

కాంగ్రెస్ పార్టీ తన సొంతిల్లన్న కేకే.. తీర్థ యాత్రలకు వెళ్లిన వారు ఎప్పటికైనా ఇంటికే చేరుతారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తాను కూడా తన సొంత ఇల్లు కాంగ్రెస్‌లోకే వెళుతున్నానని చెప్పారు. 53 ఏళ్లు కాంగ్రెస్ పార్టీలో పని చేశానని, బీఆర్ఎస్‌లో పని చేసింది పదేళ్లు మాత్రమేనని అన్నారు. తెలంగాణ కోసమే బీఆర్ఎస్‌లో చేరానని, కాంగ్రెస్ పార్టీయే తెలంగాణ ఇచ్చిందని చెప్పారు. తాను మొదటిసారి కాంగ్రెస్ రెండో ప్రాధాన్య ఓట్లతోనే రాజ్యసభకు ఎన్నికయ్యానని గుర్తు చేశారు. తాను పుట్టింది, పెరిగింది కాంగ్రెస్‌లోనేనని, ఆ పార్టీలోనే చనిపోవాలని అనుకుంటున్నానని కేకే చెప్పారు. తాను ఇంకా బీఆరెస్‌కు రాజీనామా చేయలేదని తెలిపారు. తన కూతురు కాంగ్రెస్‌లో చేరిన రోజు తాను చేరడం లేదని, ఏ తేదీన చేరేది తర్వాత వెల్లడిస్తానని పేర్కొన్నారు. తన కుమారుడు మాత్రం బీఆరెస్‌లోనే కొనసాగాలని కోరుకుంటున్నారని చెప్పారు.

**ప్రాధాన్యం, పదవులు ఇచ్చినా ఎందుకు వెళ్లిపోతున్నారు?**

ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో తనను కలిసిన కేకేపై బీఆరెస్ అధినేత కేసీఆర్ తీవ్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. పార్టీలో తగిన ప్రాధాన్యం, పదవులను ఇచ్చినప్పటికీ ఎందుకు పార్టీ వీడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. ఈ సందర్భంగా కేకే తాజా రాజకీయ పరిస్థితులు, తన కూతురు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సహా తన పార్టీ మార్పుపై చోటుచేసుకున్న ప్రచారంపై కేసీఆర్‌కు వివరణ ఇచ్చినట్లుగా సమాచారం. కేసీఆర్ మధ్యలో కల్పించుకుని సాకులు చెప్పవద్దని కటువుగానే చెప్పారని తెలిసింది. పదేళ్ల పాటు పదవులు అనుభవించి అధికారం పోగానే పార్టీ మారుతున్నారంటూ బీఆరెస్ నేతల తీరుపై కేసీఆర్ అసహనం వెళ్లగక్కారని సమాచారం. పార్టీలు మారే వారిని ప్రజలు గమనిస్తారని, మీ ఆలోచన సరైంది కాదంటూ కేకేతో అన్నారని తెలిసింది. కేసీఆర్ మాటలకు తగ్గని కేకే.. తాను, తన కూతురు విజయలక్ష్మి కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్లుగా తేల్చి చెప్పి, సమావేశం మధ్యలోనే ఫామ్‌హౌస్ నుంచి బయటకు వెళ్లిపోయారని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

కొద్దిరోజుల క్రితం తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ కేకే ఇంటికి వచ్చి ఆయనతో పాటు విజయలక్ష్మితో భేటీ అయ్యారు. దీంతో వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతున్నది. బీఆరెస్ కుటుంబ పార్టీగా మారిందని, అన్ని అనర్థాలకు అదే కారణమైందన్నట్లుగా కేకే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో కేకే, కేసీఆర్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరువురి మధ్య సాగిన చర్చలు వారి మధ్య మరింత దూరాన్ని పెంచేశాయని తెలుస్తోంది. కేకే, గద్వాల్ విజయలక్ష్మితోపాటు.. మరో పది మంది హైదరాబాద్ సిటీ కార్పొరేటర్లు సైతం ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరవచ్చన్న ప్రచారం జరిగినా.. కేకే మాత్రం తాను విడిగా మరొక రోజు పార్టీలో చేరబోతున్నట్టు చెప్పారు. మరోవైపు కేకే కలిసిన సందర్భంలోనే రాజేంద్రనగర్ బీఆరెస్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కూడా కేసీఆర్‌ను కలిశారు. ప్రకాశ్‌గౌడ్ బీఆరెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన తొలి ఎమ్మెల్యే. తన పార్టీ మార్పు ప్రచారంపై కేసీఆర్‌కు ప్రకాశ్‌గౌడ్ వివరణ ఇచ్చారని తెలుస్తున్నది.

**బీఆరెస్‌కు కలిసిరాని నంబర్ టూ**

బీఆరెస్‌కు నంబర్ టూ నేతలు.. ప్రత్యేకించి సెక్రటరీ జనరల్స్ అచ్చివచ్చినట్టు లేదు. గతంలో కేసీఆర్ తర్వాత నంబర్ టూగా చెలామణి అయిన అలె నరేంద్ర, విజయశాంతి పార్టీ సెక్రటరీ జనరల్ పదవులు నిర్వహించారు. ఇప్పుడు కేకే కూడా పార్టీ సెక్రటరీ జనరల్‌గా ఉన్నారు. రెండుసార్లు కేకేకు రాజ్యసభ సభ్యత్వం బీఆరెస్‌లో లభించింది. ఆయన కుమార్తెకు జీహెచ్ఎంసీ మేయర్ పీఠం దక్కింది. కుమారుడికి కార్పొరేషన్ పదవి కూడా బీఆరెస్ హయాంలో లభించింది. అయినా.. కాంగ్రెస్‌లోనే చేరుతానని కేకే ప్రకటించడం విశేషం.

# కవిత అరెస్టు అక్రమం

**కనీస సమాచారం లేకుండా అరెస్టు :**

కవిత అరెస్టును సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలన్న విజ్ఞప్తిమేరకు గురువారం సాయంత్రం 4.55 నిమిషాలకు ప్రత్యేక న్యాయమూర్తి మనోజ్‌కుమార్ విచారణ చేపట్టారు. కవిత తరఫున న్యాయవాది నితేశ్ రాణా వర్చువల్‌గా, మోహిత్‌రావు ప్రత్యక్షంగా వాదనలు వినిపిస్తూ.. సీబీఐ చర్యలు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. సీబీఐ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని, నిబంధనలను తుంగలోకి తొక్కిందని అన్నారు. సీబీఐ కనీస ప్రమాణాలు పాటించలేదని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారం ఇవ్వాలన్న ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలను సీబీఐ పాటించలేదని తెలిపారు. పిటిషన్‌పై వాదనలు వినాలా? వద్దా? అన్న దానిపై ఇంకా నిర్ణయమే జరగలేదని జడ్జి మనోజ్ కుమార్ పేర్కొన్నారు.

ఈ కేసుపై తన దగ్గర ఎటువంటి సమాచారం లేదని తెలిపారు. మీకేమైనా సమాచారం ఉందా? అని సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ప్రశ్నించగా.. తనకూ ఎలాంటి సమాచారం లేదని జవాబు ఇచ్చారు. అసలు సీబీఐ అరెస్టు చేసిందని మీరెలా చెబుతున్నారని కవిత తరఫు న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. కవితను అరెస్టు చేసినట్టు ఆమె భర్త అనిల్‌కు సీబీఐ సమాచారం ఇచ్చిందని మోహిత్‌రావు తెలిపారు. అయితే.. అత్యవసర కేసులను మాత్రమే తాము విచారిస్తామని, కాబట్టి ఈ విషయంలో కవితకు ఎటువంటి ఊరట ఇవ్వలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని రెగ్యులర్ కోర్టులోనే తేల్చుకోవాలని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని రెగ్యులర్ బెంచ్‌కు సూచించారు. ఈ దశలో న్యాయవాది మోహిత్‌రావు కల్పించుకుంటూ తమ అప్లికేషన్‌ను పరిగణనలోకి తీసుకోవాలని కోరగా.. అందుకు జడ్జి అంగీకరించారు.

**అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముంది?**

కవిత అరెస్ట్ అన్యాయం, రాజ్యాంగ విరుద్ధమని ఆమె న్యాయవాది మోహిత్‌రావు మీడియాతో చెప్పారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సీబీఐ స్పెషల్ కోర్టు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. జైలులో ఉన్న కవితను అరెస్ట్ చేయాలంటే వారంట్, కోర్టు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కోర్టు అనుమతులు ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఇలా జరగడం ఇది రెండోసారని చెప్పారు. ఈ నెల 5న కవితను జైల్లో విచారించేందుకు, ఇప్పుడు అరెస్ట్ చేసేందుకు కోర్టు అనుమతిచ్చిందని తెలిపారు. తమకు ఏం జరుగుతున్నదో తెలియకుండా పూర్తిగా చీకట్లో పెట్టి ఆమెను అరెస్ట్ చేశారని తప్పుపట్టారు. చట్టం ప్రకారం.. ప్రతివాదులుగా తమకు నోటీసు ఇవ్వాలని అన్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయం



**-లోక్‌సభ బరిలో ఆరుగురు మంత్రుల పిల్లలు**

బెంగళూరు, ఏప్రిల్ 11: కర్ణాటక కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయాలు పెరిగిపోయాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆరుగురు మంత్రుల కుమారులు, కుమార్తెలు బరిలో నిలిచారు. వీరితోపాటు మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్ సతీమణి ప్రభా మల్లికార్జున్ కూడా పోటీచేస్తున్నారు.

వాస్తవానికి పలువురు మంత్రులను లోక్‌సభ బరిలో నిలపాలని కాంగ్రెస్ అధిష్టానం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అయితే మంత్రులు అందుకు ససేమిరా అనడంతో వారి కుటుంబ సభ్యులను పార్టీ బరిలోకి దింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్‌కు కేవలం ఒక్క సీటు మాత్రమే దక్కింది. రాబోయే ఎన్నికల్లో 15 నుంచి 20 సీట్లు సాధించాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నది. రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలకు ఏప్రిల్ 26, మే7న మొత్తం రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

**బరిలో నిలిచింది వీరే..**

మంత్రి లక్ష్మీ హెబ్బాల్కర్ కొడుకు మృణాల్ రవీంద్ర హెబ్బాల్కర్ బెల్గాం నుంచి పోటీ పడుతున్నారు. అలాగే ఈశ్వర్ ఖండ్రే కుమారుడు సాగర్ ఖండ్రే బీదర్ నుంచి పోటీ చేస్తుండగా.. హెచ్‌సీ మహాదేవప్ప కుమారుడు సునీల్ బోస్ చామరాజ నగర్ నుంచి పోటీ పడుతున్నారు. అలాగే సతీశ్ జార్కిహోళి కుమార్తె ప్రియాంక జార్కిహోళి చిక్కోడి నుంచి, శివానంద పాటిల్ కుమార్తె సంయుక్త పాటిల్ బాగల్ కోట్ నుంచి, రామలింగారెడ్డి కూతురు సౌమ్యారెడ్డి బెంగళూరు సౌత్ నుంచి బరిలో నిలిచారు.

ఇక మరో మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున్ భార్య, సీనియర్ నేత శామనూరు శివశంకరప్ప కోడలు అయిన ప్రభా మల్లికార్జున్ దావణగెరె నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సౌమ్యారెడ్డికి మినహా మిగిలిన ఎంపీ అభ్యర్థులెవరికీ రాజకీయ అనుభవం లేదు. మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అల్లుడు రాధాకృష్ణ దొడ్డమణి.. కలబుర్గి (గుల్బర్గా) నుంచి పోటీ చేస్తున్నారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన సోదరుడు డీకే సురేశ్‌ను బెంగళూరు రూరల్ నుంచి పోటీకి నిలబెట్టారు. ఇతనికి ప్రత్యర్థిగా మాజీ ప్రధాని దేవగౌడ అల్లుడు, ప్రముఖ కార్డియాలజిస్ట్‌ను బీజేపీ, జేడీ(ఎస్) సంయుక్త అభ్యర్థిగా రంగంలోకి దింపాయి.

# భాజపాలో చేరిన ఐఏఎస్ అధికారిణి

**- రాజీనామా ఇంకా ఆమోదించలేదన్న పంజాబ్ సీఎం!**

**అక్షర విజేత** చండీగఢ్: లోక్‌సభ ఎన్నికల వేళ పంజాబ్‌లో అకాలీదళ్ నేత, మాజీమంత్రి సికిందర్ సింగ్ మలుకా కోడలు పరంపాల్ కౌర్ సిద్ధు భాజపా లో చేరారు. ఐఏఎస్ అధికారిణి అయిన ఆమె తన పదవికి రాజీనామా చేసి గురువారం దిల్లీలో కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పురీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తాడ్వే సమక్షంలో తన భర్తతో కలిసి కమలదళంలో చేరారు. దీనిపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. పరంపాల్ కౌర్ సిద్ధూ తన ఉద్యోగానికి రాజీనామా చేసినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదని స్పష్టంచేశారు. రాజీనామాకు ఒక ప్రొసీజర్ ఉంటుందన్న ఆయన.. ఎలా రాజీనామా చేయాలో దయచేసి తెలుసుకోవాలని ఆమెకు హితవు పలికారు. లేదంటే సంపాదన ప్రమాదంలో పడే అవకాశం ఉండొచ్చని సూచించారు. 2011 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి అయిన పరంపాల్ కౌర్.. పంజాబ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఎండీగా కొనసాగారు. ఆమె భాజపాలో చేరే అవకాశం ఉందంటూ పెద్దఎత్తున ఇటీవల పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. దీంతో



తన రాజీనామా లేఖను సీఎస్ ద్వారా ముఖ్యమంత్రికి ఆమె పంపారు. ఏడాది అక్టోబర్‌లో పదవీవిరమణ చేయాల్సిఉండగా.. ముందుగానే ఆమె తన పదవికి రిటైర్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం అకాలీదళ్ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ ప్రాతినిధ్యం వహిస్తున్న బటిండా లోక్‌సభ స్థానం నుంచి పరంపాల్ కౌర్ బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# స్కాన్ చేయండి.. స్కామ్‌లు చూడండి

**-బీజేపీకి వ్యతిరేకంగా తమిళనాట పోస్టర్లు**

చెన్నై: తమిళనాడులో బీజేపీకి వ్యతిరేకంగా లక్షలాది పోస్టర్లు వెలిశాయి. లోక్‌సభ మొదటి దశ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇవి సంచలనం సృష్టిస్తున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ అవినీతిని ఎండగడుతూ ఈ పోస్టర్లు వెలిశాయి. పోస్టర్లపై జై పే అని ముద్రించారు. స్కాన్ చేయండి.. స్కామ్‌లు చూడండి అని కింద ఒక ట్యాగ్ లైన్ కూడా జత చేశారు. ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే యూజర్లకు ఓ వీడియో కనిపిస్తుంది. అందులో కేంద్రంపై అవినీతి ఆరోపణలను ఎక్కుపెడుతూ ఓ వాయిస్ వినిపిస్తుంది. ఎన్నికల బాండ్లు మొదలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతితో సహా కొంత మంది పారిశ్రామిక వేత్తలకు బీజేపీ ప్రభుత్వం కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన అంశాలన్నీ వాయిస్ రూపంలో ఉన్నాయి. ఈ పోస్టర్లను డీఎంకే ముద్రించిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# పూలే ఆశయ సాధనకై ప్రతిఒక్కరు కృషి చేయాలి

-జెడ్పి చైర్ పర్సన్ సరిత
-స్త్రీ అభ్యున్నత వాది జ్యోతి రావ్ పూలే
-మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :**
సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి స్త్రీ అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితా అన్నారు. గద్వాల పట్టణంలోని క్రిష్ణవేణి చౌక్ వద్ద గల జ్యోతి రావ్ పూలే విగ్రహాన్నికి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటాన్నికి జెడ్పి చైర్ పర్సన్ సరిత , మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యశోధక సమాజ స్థాపకుడు బలహీన వర్గాల ఆశా జ్యోతి గులాబ్ గిరి రచయిత, స్త్రీ అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా నివాళులు జరుపు కావడమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి పూలే అడుగుజాడల్లో నడచి సేవ చేయడం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున వారధిగా నిలిచి,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికై ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ బాబు,అమరావాయి కృష్ణారెడ్డి,గట్టు కృష్ణమూర్తి,పట్టణ అధ్యక్షుడు ఇసాక్, డిటిడిసి నర్సింహులు,మహమహోనాడు శ్రీనివాసులు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్,నరహరి గౌడ్, పూడూర్ కృష్ణ,నాగేంద్ర యాదవ్, కొటేష్,నాగరాజు,శ్రీమన్నారాయణ,బొట్టు సుధాకర్,తుమ్మల నర్సింహులు,భాస్కర్ యాదవ్,నాగ శంకర్, తుమ్మల నర్సింహులు,జమ్మిచేడు సురేష్,యూసుఫ్,అడ్వకేట్ షాఫీవుల్లా,ఇక్బాల్, ఖలీమ్. జగదీష్, కరాటే సత్యం,గువ్వల గోపాల్, కొత్త గణేష్,కుంటలు రవి, వెంకటస్వామి ఆచారి,కిషోర్, మోహన్ యాదవ్, జమ్మిచేడు రాము,రవి,తదితరులు ఉన్నారు

# శ్రీరాముని దర్శించుకున్న బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

-నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా భరత్ ను గెలిపించండి
-మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి,ఎంపీ రాములు.



**అక్షరవిజేత, చారకొండ:**
అపర భద్రాద్రిగా పేరొందిన శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం శిరసనగండ్ల గుట్ట లో గురువారం నాగర్ కర్నూల్ ఎంపీ రాములు,నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్,జాతియ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకుల వేదమంత్రాల నడుమ నాగర్కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ని ఆశీర్వదించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు.పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శిరసనగండ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాములు, ఆచారి. శిరసన గండ్ల, అగ్రహారం గ్రామాల నుండి నారాయణరెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో 50 మంది వివిధ పార్టీల నుండి చేరారు.వారికి నాయకులు బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపినాయకులుమాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా తన కుమారుని భరత్ ప్రసాద్ ను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని, గామాలు అభివృద్ధి చెందాలంటే, రైతులకు సబ్సిడీ ఎరువులు, జాతీయ పథకాలు అందాలంటే బిజెపిని గెలిపించాలని అన్నారు.టి ఆచారి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ యువ నాయకుడు అని యువ గళం పార్లమెంటులో వినిపించాలంటే ప్రతి ఒక్కరు ఒక సైనికుల పనిచేస్తూ బిజెపి కమలంపై ఓటు వేసి నాగర్కర్నూల్ పార్లమెంటు నుండి ఢిల్లీకి పంపించి మోదీ ఆశీర్వాదం పొంది నాగర్ కర్నూల్ పార్లమెంట్ కు అధిక నిధులు తెచ్చి గ్రామాల అభివృద్ధి పొందాలని, అదేవిధంగా శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి గుట్ట అభివృద్ధికి మిగిలిన తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామన్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు గజ్జె వెంకట్ గౌడ్, చల్లనమోనీ కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీను యాదవ్,బీజేవైఎం నాయకులు రవీందర్ నాయక్, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై అనర్హత వేటు వేయాలని డిమాండ

- కర్రోల్ల రవిబాబు డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి



**అక్షర విజేత, కొమురవెల్లి:**
అమాయకులైన 106 మంది ఐకెపి ఈజీఎస్ ఉద్యోగస్తులు సస్పెండ్ కావడానికి కారణమైన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పి వెంకట్రామిరెడ్డి పైన ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణకు సహకరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉండి ఎన్నికల నియమావళి తెలిసి ఉన్న తన్నీరు హరీష్ రావు, ప్రస్తుత మెదక్ పార్లమెంటరీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ సిద్దిపేట జిల్లా కలెక్టర్ వెంకటరామిరెడ్డి లపై ఎన్నికల ప్రక్రియ ఉల్లంఘన కింద చర్య తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి డిమాండు చేస్తూ గత ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలకు పాల్పడుతూ అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వ పెద్దలు ప్రస్తుత సాధారణ ఎన్నికల్లో కూడా మాజీ సిద్దిపేట జిల్లా కలెక్టర్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి వెంకటరామిరెడ్డి దొడ్డిదారిన ప్రలోభ పెట్టి, బెదిరించడం జరుగుతుంది.

## ఏడుపాయల వన దుర్గాదేవిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్షరవిజేత,పాపన్నపేట :**
ఏడుపాయల శ్రీ వనదుర్గాదేవి అమ్మవారిని గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు సిబ్బంది సూర్య శ్రీనివాస్, పి మధుసూదన్ రెడ్డి లు పూర్ణకుంభంతో జిల్లా కలెక్టర్ కు రాజగోపురం వద్ద ఘన స్వాగతం పలికారు. అలయ గర్భాలయంలో వనదుర్గాదేవి అమ్మవారికి కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు, కుటుంబసభ్యులు కుంకుమార్చన, వివిధ విశేష పూజలు ను నిర్వహించారు. ఆలయఅర్చకులు అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. ఆలయ మర్యాదలతో కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులకు సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి లు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో రమాదేవి, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, తదితరులు ఉన్నారు.

# ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు

-నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**అక్షర విజేత, మరికల్/ధన్వాడ:**
ముస్లిం సోదర, సోదరీ మణులందరికి నారాయణ పేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి ఒక ప్రకటన ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆమె అన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్– ఉల్– ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జ్యోతిబా ఫూలే జయంతిలో పాల్గొన్న హరీశ్ రావు



**అక్షర విజేత సిద్దిపేట :**
సిద్దిపేట తన నివాసంలో మహాత్మా జ్యోతిబా పూలె 198వ జయంతి సందర్భంగా పూలె చిత్ర పటానికి మాజీ మంత్రి హరీశ్ రావు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి... మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్పూర్తిదాయకమన్నారు .

## పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- మరికల్ యువక మండలి



**అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:**
నారాయణపేట జిల్లా మరికల్ మండల ముస్లిం సోదరులకు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు,మరికల్ యువక మండలి సభ్యులు తెలియజేశరు. ఈ విషయమై వారు మాట్లాడుతూ రమజాన్ పండుగ భక్తిశ్రద్ధలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవికిరణ్, మరియు కార్యవర్గ సభ్యులు ,యువకులు ముస్లిం యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ

-శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మరికల్/ధన్వాడ :**
పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గురువారం రంజాన్ పండుగ నారాయణపేట రోడ్డుకు వెలిచినటువంటి ఈద్గాహ దగ్గర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ప్రత్యేక ప్రార్థనలు అనంతరం, మౌలానా ప్రార్థన చేస్తూ ప్రపంచ మానవాళి అంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నారు, అనంతరం ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మరికల్ మండల నాయకులు, ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియపరిచారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరికల్ ముస్లిం పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# మందమర్రిలోఘనంగా రంజాన్ వేడుకలు



**అక్షర విజేత మందమర్రి :**
మందమరి మండల వ్యాప్తంగా గురువారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిఆర్ క్లబ్, విద్యానగర్ దగ్గర ఉన్న ఈదుగాను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లా దయవల్ల నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సో సుదర్శన్, పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు 198వ జయంతి



**అక్షర విజేత సిద్దిపేట**
గురువారం నాడు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతిని ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి ఐ డి ఓ సి సమీకృత జిల్లా అధికారుల సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ యం మను చౌదరి, ఐ.ఏ.యస్ , దేవికా దేవి, జిల్లా పంచాయతి అధికారి , మరియు ప్రభుత్వ బీసి వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు ఉద్యోగులు హాజరు అయినారు,

## జ్యోతిరావు పూలే ఆశయ సందర్భంగా ముందుకు నడుస్తాం ఎస్ఎఫ్ఐ

-జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**అక్షర విజేత, కొమురవెల్లి:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో 193 జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి దాని అనంతరం ఎస్ఎఫ్ఐ కొమరవెల్లి మండల కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వారి జీవితం ఒక స్ఫూర్తి తాకితమంటూ వారు తెలియజేస్తారు. అంటారానితరం మహెూన్నత, మహనీయుడు, ప్రజ్ఞశీలి, సమాజ హితం కోరిన సమాజ సేవకుడు,"ఈ భారత దేశం లో మొట్టమొదటి మహాత్మ అనే బిరుదు అందుకున్న గొప్ప మేధావి" నిరంతరం బహుజన ఎనలేని కృషి చేసిన వ్యక్తి "దేశం లో బడుగు బలహీనులు అభివృద్ధి కావాలంటే అది చదువుతోనే సాధ్యమైతది" అని చెప్పి బ్రాహ్మణ అధిఅత్య కులాలకు ధీటుగా బహుజన ప్రజలకు మహిళలకు పాఠశాలలు ఏర్పరిచి ఈ సమాజ ప్రజలను ఈ స్థాయికి తీసుకు వచ్చిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, వినోద్, అరవింద్, హరిబాబు, మనోజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు



**అక్షరవిజేత, పాపన్నపేట :**
సంఘ సంస్కర్త, విద్యాభివృద్ధికి స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావుపూలే కు బీఆర్ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ భవన్ లో జ్యోతి రావు పూలె జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదానాచారి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి లు ఘన నివాళులు అర్పించి, పూలే సేవలను స్మరించుకున్నారు.

# రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రల పై పోరాడుదాం

-197 మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**అక్షరవిజేత,అదిలాబాద్ ప్రతినిధి :**
మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమం కుమూరం భీం ఆసిఫాబాద్, జిల్లా కేంద్రంలో ని ప్రజా సంఘాల కార్యాలయంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కే వి పి ఎస్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టిఏజిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పూలే చిత్రపటానికి పూలమాలవేసినా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, టీఏజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేడ్కర్ జన జాతర సదస్సులు సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పులే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తి తో ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజేపి కుట్రలు చేస్తుందని అన్నారు. 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందని అన్నారు.స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ బిజెపిలు నేటి దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు.లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడని అన్నారు. దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40వేల 172 దాడుల సంఘటన జరిగితే



అవి 2021 నాటికి 50 వేల900 లకు పెరిగాయని అన్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందని అన్నారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ నీ ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. పూలే అంబేడ్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని మత సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి సతీష్, వడ్లూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

-ఈద్గా దగ్గర భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



**అక్షర విజేత, తాండూర్ :**
తాండూర్ బషీరాబాద్ మండలంలోని జీవన్గి గ్రామంలో గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం లు నూతన వస్త్రాలను ధరించి ఊరేగింపు గా ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు చేశారు. జీవన్గి వేలాది మంది ముస్లింలు ఈద్గా దగ్గర కు భారీ గా తరలి వెళ్లారు. అయితే, వివిధ పార్టీ లకు చెందిన నా యకులు ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు హిందూ ముస్లిం లు భాయి భాయి అంటూ పలుకరించుకు ని ఆనందం పంచుకున్నారు."ఈద్ ఉల్ ఫితర్" వేడుకలను ముస్లిం ఈద్గా దగ్గర అందరు ఆనందముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలహా అనంతరం రంజాన్ పండుగా సందర్భంగా ముస్లిం సోదరులు గ్రామ లోని పెద్దలకు యువకులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గజ్వేల్ లో రంజాన్ ఉత్సవం లో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి

**అక్షరవిజేత, గజ్వేల్ :**
సత్య నిష్ట, ధర్మాచరణ, దానధర్మాలు, ఉపవాస దీక్షలతో పవిత్రంగా రంజాన్ మాసం ముగిసి.ఈదుల్ ఫితర్ ను భక్తి శ్రద్ధలతో జరుపుకొంటున్న ముస్లీం సోదర, సోదరి మణులకు మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో రాష్ట్ర ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర మాసం మీ ఆశలు నెరవేర్చాలని కోరుకుంటున్నామని, జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తి , శాంతి, శ్రేయస్సును భగవంతుడు మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, ఈసందర్భంగా ముస్లీం సోదరులను అలాయ్ బలాయ్ చేసుకొనిఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు.తెలియజేశారు.ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసమని, మీరంతా అల్లాదయతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లుతెలిపారు.అనంతరం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ నివాసంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ విందును స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ జఖి ఉద్దీన్, మజీద్ చైర్మన్ యూసుబ్, పార్టీ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, వీరసత్ అలీ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :**
మెదక్ జిల్లాగజ్వేల్ నియోజక వర్గంతూప్రాన్ మున్సిపాలిటీలో ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు.మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది. మహాత్మబిజ్యోతిబాపూలే గారి జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళు లు.మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని అందరికీ విద్యనందేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఇదే మా నమస్సుమాంజలి.కులం పేరుతో తరతరాలుగా అన్నిరకాలుగా అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి హక్కుల కోసం పోరాడి , సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఘన నివాళి . జ్యోతిభపూలేజయంతి ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, మెదక్ జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఆబోతు వెంకటేశ్ యాదవ్, తెలంగాణ ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సర్గాల రాములు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటొల్ల శివ కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షులు బాయికాడి అంజి, బీసీ సంఘం జిల్లా నాయకులు గడ్డం ప్రశాంత్ కుమార్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి ఇమాంపూర్ వెంకట్ గౌడ్,గడ్డం వెంకటేష్,గౌటి బాలేష్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రమేష్, జక్కపురం నాగరాజు, బందెల నరేష్, బుక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి భరించలేక ఉద్యోగి మృతి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కడుపునొప్పి భరించలేక పురుగుల మందుతాగి మహిళా మృతిచెందిన ఘటనా జన్నారం మండలంలోని మురిమడుగులో చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబీకుల వివరాలిలా గద్దల నవ్య ఉట్నూర్ ఆర్డీఓ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తోంది గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. బుధవారం అది నొప్పి తీవ్రమవ్వడంతో బాధ భరించలేక పురుగు మందు తాగింది. చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందింది.

# ఆర్థిక సాయం అందజేత



**అక్షరవిజేత,గజ్వేల్/జగదేవపూర్ :**
మండలం లోని మాందపూర్ గ్రామానికి చెందిన లింగాల సత్తయ్య వారం రోజుల క్రితం గుండె పోటు తో మృతి చెందారు విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ లింగాల బిక్షపతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబానికి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తయ్య మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు.వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడం లోనే ఆనందం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నర్సింలు,గ్రామ ప్రజలు లింగాల నర్సింలు,జహంగీర్, విజయ్,నవీన్,గణేష్,పెద్ది రాజు,సాయిలు,రమేష్, మల్లేష్,నరేష్,గువ్వ నర్సింలు, రాజయ్య,యాదగిరి ,కనకయ్య,నర్సింలు,అనిల్,రమేష్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పూలే కృషి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో బుధవారం మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బీజేపీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మహాత్మ జ్యోతిబాపూలే త్యాగాలను మరవలేమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

- మండల అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్



**అక్షరవిజేత,గజ్వేల్ /మార్కుక్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిర్వహించే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ శోభ గార్డెన్ లో శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మంత్రి కొండ సురేఖ, మంత్రి దామోదర రాజనర్సింహ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, మైనం పల్లి హనుమంతరావు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొంటారని ఉదయం 10-00 గంటలకు ప్రజ్ఞాపూర్ హరిత హెూటల్ నుంచి శోభ గార్డెన్ వరకు ర్యాలీ.నిర్వహించి శోభ గార్డెన్ లో సమావేశం ఉంటుందని, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హాస్టల్ నిర్వాణ పై ఆర్డీఓ విచారణ

- కేజీబీవి ఏదట ఉన్న జిస్సం ఫ్యాక్టరీ పై లిఖితపూర్వకంగా ఎందుకు ఫిర్యాదు చేయలేదు, ఎస్ఓపై అసంతృప్తి
-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
-నివేదిక అందజేత
-తాండూరు డివిజన్ ఆర్డీఓ ఎం. శ్రీనివాసరావు

**అక్షరవిజేత, తాండూర్ :**
జ్యోతిరావు పూలే హాస్టల్లో సెక్యూరిటీ సరిగా లేదని విస్మయం వ్యక్తం చేసిన ఆర్డిఓ త్వరలో చెప్పకుండా విజిట్ చేస్తామని హెచ్చరిక పూర్తి వివరాలతో కలెక్టర్ నివేదిక అందజేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసరావు తాండూరు మండలం విద్యార్థుల విద్యార్థినిల సర్వస్థలపై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సీరియస్ అయ్యారు విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు . గురువారం రెండు పాఠశాలలు సందర్శించిన ఆర్డిఓ ఎం శ్రీనివాసరావు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల చెన్ గేష్ పూర్, మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం , ఐనెల్లి గ్రామం ( జిన్గుర్తి %శ% రోడ్ ) లను సందర్శించి హాస్టల్ లో ఉన్న వంటగదిని నీటి సరఫ గదులను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో ఆర్డిఓ మాట్లాడారు హాస్టల్ లో వెనక భాగంలో అపరిశుభ్రతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎదుట ఉన్న జీతం ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసన వల్ల బాలికలు అస్వస్థ గురవుతున్నారని ఎందుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం లేదని ఈ విషయంపై ప్రత్యేక అధికారిణిపై అసంతృప్తి వ్యక్తం చేశారు ఈ విషయం వెంటనే కలెక్టర్ కు తామే పిర్యాదులు చేస్తామని ఆర్డీఓ పేర్కొన్నారు తర్వాత నీలాపురి చికిత్స పొందుతున్న అలేఖ్య బంధువులతో ఆడియో ఫోన్లో మాట్లాడారు ఈనెల 28వ తేదీన నుంచి అలేఖ్య అనారోగ్యంతో బాధప పడడంతో బంధువులు తీసుకెళ్లినట్లు ఆర్డీఓ ప్రత్యేక అధికారి తెలిపారు అలేఖ్య ప్రస్తుతం గాంధీ ఆసుపత్రులు చికిత్స పొందుతానే ఆర్డిఓ అన్నారు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నాణ్యమైన ఆహారం స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు. మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్లో సెక్యూరిటీ



సరిగా లేదు తాండూరు మండలం చెంగేష్ పూర్ రోడ్డు ఆర్డిఓ శ్రీనివాసరావు స్పందించారు.నిన్న సాయంత్రం అనారోగ్యానికి గురైన విద్యార్థులను మౌనిక, సుమిత్ర, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు ప్రిన్సిపాల్ నాస్విత్తో సమగ్ర వివరాలు సేకరించారు పాఠశాల మొత్తం 508 మంది విద్యార్థులు గాను ప్రస్తుతం 436 మంది విద్యార్థుల హాస్టల్ లో ఉన్నారని తెలిపారు అయితే విద్యార్థులను పిలిచి వివరాలను అడిగి తెలుసుకున్నారు భోజనం ఎలా ఉందని అడిగారు అనంతరం పాఠశాలను సందర్శించి ప్రహరీ కూడా చిన్నగా ఉండి సెక్యూరిటీ ప్రాబ్లం ఉండడంపై ప్రిన్సిపాల్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్డీఓ శ్రీనివాసరావు విలేకరులతో తెలిపారు ప్రస్తుతం పత్రికల్లో విద్యార్థులను అస్వస్థత వార్త ప్రస్తుతమైనది తర్వాత విద్యార్థులకు ముందస్తుగా సమాచారం ఇచ్చి ఉండాల్సింది ఉండవలసిందిగా ఆర్డిఓ భావించారు వారం రోజుల్లో హాస్టల్ను సందర్శించాలని అయ్యారు బాలరాజును ఆదరించారు పూర్తి నివేదికలకు జిల్లా కలెక్టర్ అందజేస్తామని ఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఉప తహసిల్దార్ విజయేందర్, మండల గిర్దావర్ బాలరాజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

-చారకొండ మండల కేంద్రంలో

**అక్షరవిజేత,చారకొండ :**
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు. చారకొండ మండల కేంద్రంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని చారకొండ మండల ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా అజ్ఞానం అనే బావిలో ఉన్నంతకాలం ఆత్మగౌరమనే ఆలోచన ఉన్నంతవరకు కాదు అని జ్యోతిరావు పూలే సందేశం ఇచ్చారని గుర్తు చేశారు, అలాగే విద్య లేక 90 శాతం అనగారిన వర్గాలు బానిసలు అయ్యారని, సమానత్వ సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేసిన బడుగు బలహీన వర్గాల సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అభివర్ణించారు.పూలే పూర్తి ఆశయాలు ధర్మసమాజ్ పార్టీ నెరవేరుస్తుందని అప్పుడే ఆయనకు అసలైన నివాళులు




అర్పించినట్లని అన్నారు.ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ పండుగ శుభాకాంక్షలు ధర్మ సమాజ పార్టీ మండల కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎస్ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ మహారాజ్,మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు విజయ్, మల్లేష్,రామకృష్ణ ఉదయ్,మురళి,వెంకటేష్ ,రామకృష్ణ గౌడ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ మిడ్జిల్ జడ్చర్ల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే198వ జయంతి వేడుకలు




**అక్షర విజేత జడ్చర్ల :**
టీఎస్ యుటిఎఫ్ మిడ్జిల్ జడ్చర్ల మండల శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమంలో జడ్చర్ల ఎం ఆర్ సి ఆవరణలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన టీఎస్ యుటిఎఫ్ నాయకులు ఈ కార్యక్రమాని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల నర్సిములు మాట్లాడుతూ మనం ప్రతి సంవత్సరం ఈ మహనీయుల జయంతులు, వర్ధంతులు పేరుమీద ఆ ఒక్కరోజే వారిని గుర్తించుకొని వారు ఆశయాలను నెమరేసుకుంటున్నామే తప్పా ,ఆచరణలో పెట్టలేకపోతున్నాము . ఇదికాదు. ఎప్పుడైతే వారి ఆశయాలను సమాజంలోకి , ముఖ్యంగా విద్యార్థిలోకనికి తెలియజేసి ఆ ఆశయాలు వారు నెరవేర్చినప్పుడే ఆ మహనీయుల కలలు సార్థకమౌతాయని నేను భావిస్తున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు వెంకటయ్య ,రమేష్ , ప్రభావతి , కృష్ణ , మల్ల స్వామి, బాలకృష్ణ, లక్ష్మయ్య , హర్యా, హనుమంతు నాయక్ , శ్రీదేవి ,నరసింహారావు, నాగయ్య, బిసి సంఘ నాయకులు కృష్ణయ్య , శ్రీనివాసులు , ఇతర నాయకులు పాల్గొన్నారు. మిడ్జిల్ మండలం వేముల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వేముల గ్రామ ప్రజలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఐకెపి వివో ఏ యశోద



**కొల్చారం, అక్షర విజేత :**
మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో వరి కొనుగులు కేంద్రాన్ని ప్రారంభించిన వెంకటాపూర్ ఐకెపి వివోఏ యశోద వెంకటాపూర్ మహిళా సంఘం అధ్యక్షురాలు బాలమణి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా కనీసం మద్దతు ధర రావాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వము వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు అని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని తేమ శాతం ఉంచకుండా తాలు లేకుండా తూకం వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యశోద వివోఏ మహిళా సంఘం అధ్యక్షురాలు బాలమణి గ్రామ సంఘం సభ్యురాలు గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాప్ పై పోలీసులు దాడి



**అక్షర విజేత సిద్దిపేట :**
టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కరీంనగర్ రోడ్డు హనుమాన్ నగర్ లో దండుగుల స్వప్న, తన కిరాణా షాప్ లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుచున్నాడని నమ్మదగిన సమాచారంపై గురువారం సాయంత్రం సమయమున సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, సిబ్బందితో కలిసి వెళ్లి రైడ్ చేసి విస్కీ బాటిల్లు మొత్తం 4.220 లీటర్ల మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే, మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**అక్షర విజేత మోర్తాడ్ :**
బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం కేంద్రంలో గురువారం రోజున మాజీ మంత్రి, పాలకొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు, సోదరీమణులకు, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులతో కలిసి మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రార్థనలు (నమాజులు) జరిపారు. అనంతరం ముస్లిం సోదరులను కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజుల పాటు ఎంతో కటోర ప్రార్థనలు ముస్లిం సోదర, సోదరీమణులు, నిర్వహించారని, అంతేకాకుండ కటోర దీక్షలు చేపట్టాలని శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. నెలరోజులపాటు ముస్లింలు చేసిన ప్రార్థనలు ఉపవాస దీక్షలు దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చల్లగా ఉండాలని, ప్రతి ఒక్కరికి తినేందుకు రెండు పూటల భోజనం అందించాలని ఆ అల్లాను వేడుకోవడం జరుగుతుంది.

# నేడు రాజంపేట మండలానికి ఎమ్మెల్యే రాక

**అక్షర విజేత రాజంపేట :**



ఎల్లారెడ్డి నియోజక వర్గం రాజంపేట మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వస్తున్నారని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి పత్రిక ప్రకటన తెలిపారు. ఈ సమావేశం మండలంలోని బస్వన్న పల్లి గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ సమావేశం జరుగును. కావున మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జీవితాన్ని ఎలా నడపాలో నేర్చుకో.....?

**కొల్చారం, అక్షర విజేత :-**

విత్తనం తినాలని
చీమలు చూస్తాయ్..
మొలకలు తినాలని
పక్షులు చూస్తాయ్..
మొక్కని తినాలని
పశువులు చూస్తాయ్
అన్ని తప్పించుకుని
ఆ విత్తనం వృక్షమైనపుడు..
చీమలు, పక్షులు, పశువులు..
ఆ చెట్టుకిందకే నీడ కోసం వస్తాయ్....
జీవితం కూడా అంతే టైమ్
వచ్చే వరకు వేచివుండాల్సిందే
దానికి కావాల్సింది ఓపిక మాత్రమే.....
లైఫ్ లో వదిలి వెళ్ళిన
వాళ్ళ గురించి ఆలోచించకు..
జీవితంలో ఉన్న వాళ్ళు
శాశ్వతం అని భావించకు..
ఎవరో వచ్చి నీ బాధను అర్థం
చేసుకుంటారని ఊహించకు...
నీకు నీవే ధైర్యం కావాలి.....
నీకు నువ్వే తోడుగా నిలబడాలి...
లోకులు కాకులు,
మనిషిని చూడరు,
మనస్సును చూడరు,
వ్యక్తిత్వాన్ని చూడరు.
కనిపించింది,
వినిపించింది నమ్మేస్తారు,
మాట అనేస్తారు,
ఒక్కోసారి మన కళ్ళే
మనల్ని మోసం చేస్తాయి.
మరొకసారి చెప్పుడు మాటలు
జీవితాలను
తలకిందులు చేస్తాయి
అబద్దాలతో, మోసాలతో
కీర్తి, ప్రతిష్టలను
ఎంత గొప్పగా నిర్మించుకొన్నా..
అవి కుప్పకూలి పోవడానికి
ఒక్క “నిజం”చాలు.
అందుకే కష్టమైనా సరే
నీతిగా బ్రతకడమే మనిషికి
ఉత్తమ మార్గం.
ఒక చిన్న మొక్కనాటి
ప్రతిరోజూ వచ్చి కాయకాసిందా అని
చూడకూడదు.
ఎందుకంటే అది పెరగాలి
మొక్క వృక్షం కావాలి
పుష్పించాలి, పిందెలు రావాలి
అవి కాయలై , పండితే తినగలం.
అలాగే నేను ఇది కావాలి
అనే కోరిక కూడా మొలకై
వృక్షమై ఫలవంతం ఔతుందని తెలిసి
మసలుకోండి సన్నిహితులారా
జీవితంలో కష్టము,
కన్నీళ్ళు, సంతోషము,
భాధ ఏవి శాశ్వతంగా ఉండవు,
కాలం ఎప్పుడూ ఒకేలా ఉండిపోదు.
ఆనందం, ఆవేదన కూడా అంతే.
నవ్వులూ, కన్నీళ్ళూ
కలగలసినదే జీవితం
కష్టమూ శాశ్వతం కాదు,
సంతోషమూ శాశ్వతమూ కాదు.
ఓడిపోతే
గెలవడం నేర్చుకోవాలి,
మోసపోతే
జాగ్రత్తగా ఉండడం నేర్చుకోవాలి
చెడిపోతే ఎలా
బాగుపడలో నేర్చుకోవాలి,
గెలుపును ఎలా పట్టుకోవాలో
తెలిసిన వాడికంటే
ఓటమిని ఎలా
తట్టుకోవాలో తెలిసిన వారే
గొప్ప వారు నేస్తమా !
దెబ్బలు తిన్న రాయి
విగ్రహంగా మారుతుంది
కానీ దెబ్బలు కొట్టిన
సుత్తి మాత్రం ఎప్పటికీ
సుత్తిగానే మిగిలిపోతుంది....
ఎదురు దెబ్బలు తిన్నవాడు,
నొప్పి విలువ తెలిసిన వాడు
మహనీయుడు అవుతాడు...
ఇతరులను ఇబ్బంది పెట్టేవాడు
ఎప్పటికీ ఉన్నదగ్గరే ఉండిపోతాడు...
డబ్బుతో ఏమైనా
కొనగలమనుకుంటున్నారా
అయితే కొనలేనివి ఇవిగో
మంచం పరుపు కొనవచ్చు
కానీ నిద్ర కాదు
గడియారం కొనవచ్చు
కానీ కాలం కాదు
మందులు కొనవచ్చు
కానీ ఆరోగ్యం కాదు
భవంతులు కొనవచ్చు
కానీ ఆత్మీయిత కాదు
పుస్తకాలు కొనవచ్చు
కానీ జ్ఞానం కాదు
పంచభక్ష పరమాన్నాలు కొనవచ్చు
%ూ%కానీ జీర్ణశక్తిని కాదు
ఆకులు తింటేనే బ్రహ్మజ్ఞానం వస్తే
అందరి కన్నా ముందు మేకలే జ్ఞానులు
కావాలి,
స్నానాలతోనే పాపాలు పోతే ముందు
చేపలే పాప విముక్తులు కావాలి,
తలక్రిందులుగా తపస్సు చేస్తేనే
పరమాత్మ ప్రత్యక్షమైతే ముందు
గబ్బిలాలకే ఆ వరం దక్కాలి,
ఈ విశ్వమంతా ఆత్మలో ఉంది
నీలో ఉన్న ఆత్మను వదిలి పరమాత్మ అంటూ
పరుగులు పెడితే ప్రయోజనమే లేదు,
నీలో లేనిది బయటేమీ లేదు
బయటఉన్నదంతా నీలోనూ ఉంది
తెలిసి మసులుకో ం కలిసి జీవించు.....

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

-పటాన్ చేరు పట్టణం జామె మస్జిద్ ఈద్గాలో, చిట్కుల్ ఈద్గాలో ముస్లిం సోదరులను కలిసిన నీలం మధు.



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**
పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగనుజరుపుకుంటున్నారని నీలం మధు ముదిరాజ్ అన్నారు. మెదక్ పార్లమెంటు పరిధి నియోజకవర్గాలలో ప్రముఖ ఈద్గాలలో ఇమామ్ ల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. నీలం మధు ముదిరాజ్ చిట్కుల్ , పటాన్ చేరు చిన్న వాగు పక్కన ఉన్న జామె మసీద్ ఈద్గాకు చేరుకుకొని ఈద్గాలో మత పెద్ద ఇమాంసాహెబ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో 40 రోజులు కఠినమైన దీక్షతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఈద్గాలోనే ఉన్న హజ్రత్ సయ్యద్ మురాద్ అలీ సాహెబ్ దర్గాలో నీలం మధు ముదిరాజ్ తో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లాహ.. దీవెనలు మధుకు ఉండాలని ప్రార్థించారు . కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్వర్ పటేల్, లియాకత్ అలీ, మతీన్, ఆసిఫ్, ఇక్బాల్, బషీర్, పాష తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



**అక్షరవిజేత, దేవరకొండ :**
పవిత్ర రంజాన్ పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లీం సోదరులు పార్టీ నాయకులకు ఆత్మీయ పలకరింపు, అలింగనం చేసుకోని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ అనంతరం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలు అందుకోవాలని ఆకాంక్షించారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ లౌకికవాదానికి, మత సామరస్యానికి, ప్రతీక అన్నారు. పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు,పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయి అన్నారు. ఈ సందర్భంగా గంగా జమున తెహజిబ్ కు తెలంగాణ ప్రతీక అని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రజలంతా కలిసి మెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలు ఉండాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రార్థించారు.

అక్షర విజేత



# ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్న ముస్లింలు

**అక్షర విజేత మోర్తాడ్ :**
బాల్కొండ నియోజక వర్గం మండల కేంద్రమైన కేంద్రం శివారులో గల ఈద్గా వద్దకు ముస్లిం సోదరీ, సోదరీమణులు, మండలంలోని ఆయా గ్రామాల ముస్లిం సోదరీ, సోదరీమణులు, భక్తి శ్రద్దలతో ఈద్గా వద్ద అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు ఉదయం వేళ(నమాజులు) నిర్వహించారు. ఈద్గాల వద్ద ప్రార్థనలు అనంతరం ఇందు హిందువులు, ముస్లింలు, కౌలించుకుని ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ముస్లింలు తమ తమ మిత్రులకు, రంజాన్ పండుగను ఇంటి వద్దకు హిందువులనుఆహ్వానించి తేనెటీ పాయసంతో పాటు, విందు భోజనం సైతం ఏర్పాటు చేసి భుజింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా,



జిల్లావ్యాప్తంగా, మోర్తాడ్ కేంద్రంతోపాటు మండలం లోని ఆయా గ్రామాలలో నెలరోజులపాటు ముస్లిం సోదరీ , సోదరీమణులు కటోర ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలీస్ కళాబృందంచే ప్రజలను మేల్కొల్పుతున్న జిల్లా పోలీస్ శాఖ

**అక్షర విజేత, మోర్తాడ్ :**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొన్కల్ గ్రామంలో గురువారం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు చక్కని నాటిక, పాటలతో పోలీస్ కళాబృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ ఎస్.ఐ జి.అనిల్ రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ సెలవు దినాల్లో ఈతకు ఎవరు వెళ్ళకూడదని, తల్లి తండ్రులు జాగ్రతగా ఉండాలని వివరించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలి, హెల్మెట్ బరువు కాదు బాధ్యత, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందన్నారు. నిజామాబాద్ షీటీం నెం.8712659795 లేదా డయల్ 100 కి ఫోన్ చేయలన్నారు. మొబైల్ ఫోన్ దొంగిలించిన, పోగొట్టుకున్న సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా పోకిరిలు మహిళలను వేధించిన, వెంటాడుతున్న, అవమాన పరుస్తున్న అత్యవసరసమయంలో డయల్ 100 ఫోను ఉపయోగించండి. మీకు పోలీసులు




వెంటనే వచ్చి తత్వాలు న్యాయం చేయడమేగా ఉన్న, వారిని కఠినంగా శిక్షిస్తారు. మూడ నమ్మకాలు నమ్మవద్దు – మంత్ర తంత్రాలు పారద్రోలాలి.ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి, సీసీ కెమెరాలు వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుంది, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ఆన్ లైన్ మోసాలు గురించి అప్రమత్తంగా ఉండాలని వివరించారు. దీనికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1930 చేయగలరు. గల్ఫ్ దేశాలకు వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండండి. నకిలీ ఏజెంట్లు నిరుద్యోగులకు మాయమాటలు, లేనిపోని ఆశలు, అత్యశలు చూపించి మోసం చేస్తున్నారు, కావున ప్రజలు జాగ్రత్తగా ఉండండి. అందరూ శాంతియుతంగా అన్నదమ్ముల్లా కలిసిమెలసి ఉండాలి.సమాజంలో జరుగతున్న నేరాలు, చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వ్యాపారస్తులు, రైతులు, అన్ని వర్గాల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ శుభాకాంక్షలు

**-మరికల్ బి ఆర్ ఎస్ నాయకులు**




**అక్షర విజేత, మరికల్/ధన్వాడ :**
మరికల్ మండల పరిధిలో గురువారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు, భక్తిశ్రద్ధలతో చిన్న పెద్దలు కలిసి నారాయణపేట రోడ్డుకు వెలసిన ఈద్గా దగ్గర ప్రత్యేక ప్రార్థనలు జరిపి, ప్రపంచ మానవాళి అంతా సుఖ సంతోషాలతో జీవించాలని అ అల్లాను కోరుకున్నారు. అనంతరం మరికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు ప్రత్యేక రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మరికల్ నాయకులు, కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# హత్నూర మండలం దౌల్తాబాద్ లోఘనంగా రంజాన్ వేడుకలుపాల్గొన్న పూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**
హత్నూర మండలం దౌల్తాబాద్ పరిధిలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ వేడుకల్లో నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలియజేశారు. నెల రోజులుగా ఉపవాస దీక్షలో నిమగ్నమై పవిత్రమైన రంజాన్ పండుగ రోజున ఉపవాస దీక్ష విరమించి న ముస్లిం సోదరులను ఆ భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూస్తారని అన్నారు. ఆయురారోగ్యాలతో , అష్ట ఐశ్వర్యాలతో , ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగించాలని, నెల రోజులపాటు మీరు దీక్ష బలాన్ని జీవితాంతం పొందాలని ఆమె



ఈ సందర్భంగా భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మెదక్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ మున్సిపల్ చైర్మన్ నహీముద్దీన్, నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఎ హకీమ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు ఇబ్రహీం, మైనారిటీ ముస్లిం సోదరులు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు.

# ముస్లింలతో కలిసి ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**అక్షరవిజేత,రామకృష్ణాపూర్ :**
రామకృష్ణాపూర్ పట్టనంలోని ముస్లిం మైనార్టీ సోదరులకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ముస్లింలతో కలిసి ఈద్గా వద్ద సామూహిక ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగ ముస్లింలకు అతి ముఖ్యమైనదని అన్నారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్రుజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలి. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ.. సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక. అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నా



అని అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా సామూహిక ప్రార్థనలకు, మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పోలీసులు పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేసారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, అపశ్రుతులకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, అక్బర్ ఆలీ, సలీం, షఫీ, ఆరిఫ్, దాహేర్, కాజా షరీఫ్, పాషా, గౌస్ అన్ని మజీద్ ల ఇమామ్ లు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

**- ఎమ్మెల్యే బాలు నాయక్**

**అక్షరవిజేత,కొండ మల్లె పల్లి :**
గురువారం జ్యోతిరావు పూలే 197 వ జయంతి ని పురస్కరించుకొని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి, ఉపాధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శనీయమని, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం, అనగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహిళలకు విద్య అవసరమని తన సతీమణి అయినా సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది మహిళలకు విద్య అవకాశాలు కల్పించాలని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే సమ సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశాడని కొనియాడారు. ప్రతి ఒక్కరు పూలే మహనీయుని ఆశయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ కొండ మల్లేపల్లి మండల పిఏసిఎస్సి చైర్మన్



దూదిపాల వేణుధర్ రెడ్డి, చందంపేట మండల పిఏసిఎస్సి చైర్మన్ జాలే నర్సింహా రెడ్డి, కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్ క్కూరి వేమన్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి, ఉపాధ్యక్షులు యేకుల సురేష్, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్, ధర్మపురి శ్రీను, శ్రీకాంత్, మరియు యంపిటిసి జగన్ నాయక్ మాజీ సర్పంచ్ లు అందుగుల ముత్యాలు, మాడ్గుల యాదగిరి, లలితా బింసింగ్, రాములు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, పాపా నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్ , కొండ మల్లేపల్లి పట్టణ అధ్యక్షులు కైసర్ ఖాన్, కోట్ల జగదీశ్, మాడ్గుల యాదగిరి, దను%శీ%జయ్, బూడిద మల్లేష్, అనిల్ యాదవ్, రతన్ లాల్, శ్రీను, మోహన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం ప్రజలందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**-నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**

**అక్షర విజేత, మరికల్/ధన్వాడ:**
ముస్లిం సోదర, సోదరీమణులందరికి నారాయణ పేట శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి ఒక ప్రకటన ద్వారా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆమె అన్నారు.గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా



నిలిచిందన్నారు. ఈద్– ఉల్– ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు.

**అక్షర,విజేత నిజామాబాద్ ప్రతినిధి:**
నిజామాబాద్ లోని ఆరమ్మూర్, బాల్కొండ,భీంగల్,భోదన్,ధర్పల్లి,సిరికొండ,ఇందల్వాయి, డిచ్ పల్లి,జక్రాన్ పల్లి, కమ్మర్ పల్లి,కోటగిరి, మాక్లూర్, మెందోర, మోర్తాడ్, ముగ్పల్, ముప్కాల్, నందిపేట్, నవీపేట్ ,నిజామాబాద్ నార్త్, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ సౌత్, రెంజల్, రుద్రూర్, వేల్పూర్,వర్నీ, ఎడపల్లి, ఎర్గట్ల, చందూర్, మోస్రా, ఆలూర్, డొంకేశ్వర్, సలూర, పొతంగల్, మండలాల ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన రంజాన్ పండగ వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ముస్లిం మత సంప్రదాయాన్ని చిన్న పిల్లలు పెద్దలు అందరూ కలిసి ప్రార్థన మందిరం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరిని ఒకరు అలైబలై చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు, రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసాలతో నిత్యం నమాజు చేసుకొని చిన్నపిల్లలు పెద్దలు అందరూ పెద్ద సంఖ్యలో ఈద్గా మైదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నవారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

**- ఈద్గాల్లో ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు**

**అక్షరవిజేత,జూలూరుపాడు :**
పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో ముస్లిం సోదరులు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ముప్పై రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను చేపట్టిన ముస్లిం సోదరులు బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో దీక్షను విరమించారు. ఈద్గా వద్ద జూలూరుపాడు, పాపకొల్లు ముస్లిం సోదరులు రంజాన్ పండుగ యొక్క సామూహిక ప్రత్యేక నమాజ్ ను చేసేందుకు తరలి వెల్లారు. జామా మజిద్ మౌలానా షేక్ ఆరిఫ్ (మౌల్వి సాహెబ్ ) మత గురువు పర్యవేక్షణలో మౌలానా అహతిశామ్ సయ్యద్, మౌలానా ఖలీలుల్ రెహమాన్ లు రంజాన్ పండుగ యొక్క ప్రాముఖ్యతను సోదరులకు వివరించారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండటం ఇస్లాం యొక్క ఐదు నియమాల్లో ఒకటని తెలిపారు. రంజాన్ మాసపు ప్రారంభం నెలవంక దర్శించిన నాటి నుంచి శవ్వాల్ నెలవంక చూసే వరకు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు



సుమారు 14 గంటలు కఠిన ఉపవాసం ఉంటూ క్రమశిక్షణ మనో నిశ్చలతతో దానగుణాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ రంజాన్ అని వివరించారు. తెల్లవారుజామున సహరితో ప్రారంభమైన ఉపవాస దీక్ష సాయంత్రం ఇఫ్తార్ తో ముగుస్తుందని తెలిపారు. రంజాన్ నెలలోనే ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించిందని తెలిపారు. పేదలు పట్ల దయ సోదర భావంతో తమతో సమానంగా చూసే పండుగ రంజాన్ అని వివరించారు. స్తోమత కలిగిన ఉన్నవారు విధిగా జకాత్ ఫిత్రాలను చెల్లించి పేదలను ఆదుకోవాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులతో సామూహిక ప్రత్యేక పండుగ నమాజును చేయించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ ప్రత్యేక నమాజ్ కొరకు ఈద్గా వద్ద మజీద్ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఏజెన్సీ లో బరగటి రహేలమ్మ సువార్త సేవలు మరువలేము

**-గ్రేస్ మందిర్**



**అక్షర విజేత జీలుగుమిల్లి :**
ఏజెన్సీ ప్రాంతం జీలుగుమిల్లి మండలంలో బరగటి మోషే, రహేలమ్మ దంపతులు విలువైయినా వెలకట్టలేని యేసయ్య సువార్తను నిస్వార్థంగా ఈ ప్రాంతంలో ప్రకటించారు. ఈ దంపతులు ఇద్దరు గత 70 సంత్సరాల క్రిందట దేవుని పిలుపుకు లోబడి గోదావరి పరివాహక ప్రాంతం నుండి కట్టు బట్టలతో ఈ ఏజన్సీ ప్రాంతనికి అడుగు పెట్టారు.నిలువడానికి నిడ, తినడానికి సరైయినా ఆహారం లేనప్పటికి,రోషం కలిగి దేవుని సువార్తను సకల జనులకు ప్రకటించి అనేకులను సన్మార్గములో నడిపించారు,భర్త బరగటి మోషే మరణించి సుమారు15సంత్సరాలు గతించగా బరగటి రహేలమ్మ దేవుని పిలుపును అందుకుని ఇది ద్వితీయ సంవత్సరామని గ్రేస్ మందిర్ సంగస్తులు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భముగా గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు బరగటి ఎజ్రాశాస్త్రి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులకు మొత్తం మేము ఆరుగురు సంతానమని, మా అందరికి దేవుని మార్గాన్ని బోధించి, దేవుని భయభక్తుల్లో చాలా ప్రేమగా పెంచారాని, వారు చూపించిన యేసయ్య మార్గంలోనే తమంతా నడుస్తున్నామని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ బరగటి బేశాలేలు,పాస్టర్ బి.రాజు, పాస్టర్ బి.అనిల్, నిర్మల శాస్త్రి, షారోన్, మౌనిక, కుటుంబికులు సంఘస్తులు పాల్గొన్నారు.

# గజ్వేల్ శ్రీరామ్ ఫైనాన్స్ నందు ఉద్యోగ అవకాశాలు




**అక్షరవిజేత,గజ్వేల్ :**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ రామ్ ఫైనాన్స్ నందు యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 12 శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు శ్రీరామ్ ఫైనాన్స్ గజ్వేల్ బ్రాంచ్ లో ఇంటర్వ్యూస్ ఉన్నాయని నిరుద్యోగులకు ఒక చక్కని అవకాశం అని గజ్వేల్ పరిసర ప్రాంత యువతి యువకులు శ్రీరామ్ ఫైనాన్స్ లో సంప్రదించాలని కోరారు.ఆకర్షణీయమైన వేతనం ఉంటుందని అన్నారు.పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్ 8688290801 సంప్రదించాలని కోరారు.

# శివారెడ్డి పెట్ లో ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు

- ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి
-శివారెడ్డి పెట్ నివాసి,ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డి పెట్ లో ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలను జరుపుకున్నామని శివారెడ్డి పెట్ నివాసి, ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ పేర్కొన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను చేసి రంజాన్ పండుగను జరుపుకున్నామని ఇక్బాల్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ, నమాజ్ అనంతరం ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు కలుసుకొని స్నేహభావంతో అలైబలై, ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నామని అన్నారు. రంజాన్ రోజు షేర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండి ఆత్మీయులకు తినిపిస్తామని అన్నారు. ఖురాన్ సిద్ధాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారికి కొంత భాగమైన దానధర్మం చేయాలని అన్నారు. పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం మొదలైన వాటిని దానం చేయాలని ఖురాన్ గ్రంథం చెప్తుందని తెలియజేశారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం పేదవారికి ఆనవాయితీగా నిత్యవసర వస్తువులను సరఫరా చేస్తానని సయ్యద్ ఇక్బాల్ తెలియజేశారు. రంజాన్ మాసంలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉంటారని ఆయన తెలియజేశారు. ఈ దాన ధర్మ గుణం, భక్తి భావన సంవత్సర మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంభిస్తామని అన్నారు. ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదు అనే భావనతో రంజాన్ ఉపవాస దీక్షలను చేపడతామని అన్నారు. ఎంతోమంది అభాగ్యులు నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని వారి కొరకు మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దానధర్మాలు చేయాలని సూచించారు. మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో రోజా ఉపవాసం ద్వారా తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుందని ఆయన తెలియజేశారు. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలనీ అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనేది మా మా ఉద్దేశమని ఆయన తెలియజేశారు. నమాజ్ ప్రార్థనలో సయ్యద్ ఇక్బాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 18 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచి ఉంచిన వాటిని పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ %ౠ% కుకునూరు పల్లి పోలీసులు



అక్షర విజేత కొండపాక : కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపాక మండల కేంద్రంలో తిరుపతి సాయి కృష్ణ తండ్రి ఐలమళ్ళు, వయసు 24 సంవత్సరములు, గ్రామం కొండపాక, తన ఇంటిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచిపెట్టినాడని నమ్మదగిన సమాచారంపై ఈరోజు ఉదయం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు కుకునూరుపల్లి పోలీసులు, వెళ్లి రైడ్ చేసి 18 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకున్నారు. కుకునూరుపల్లి పోలీసులు పూర్తి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. కమిషనర్ కార్యాలయం నుండ జారీ చేయనైనది.

# మధిర స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు



అక్షర విజేత, మధిర : మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రథమ సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు సమన్యాయ సత్యశోధకులు జ్యోతిరావు పూలే అని అతని భార్య సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని బలహీన వర్గాల బాలికల కోసం మొట్టమొదటిసారి పూణేలో పాఠశాల నెలకొల్పారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకున్నారని అటువంటి మహనీయుడు జన్మదిన వేడుకలు మన మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా గర్వకారణమని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చుక్కా రాంబాబు, ఉపాధ్యక్షులు గండూరి రాంబాబు,సహాయ కార్యదర్శి మైనిడి పూర్ణచంద్రరావు, గౌరవ సలహాదారు ఆదూరి అబ్రహం, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్, ఇన్ స్టైల్ రాము, శీలం శ్రీనివాసరెడ్డి కార్యవర్గ సభ్యులు బజాజ్ సాంబి రెడ్డి, కంచిపోగు ఆదం సభ్యులు నాగేశ్వరరావు, బంటి, వాటర్ ప్లాంట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మెదక్ పార్లమెంట్ బిజెపి బూత్ కార్యకర్తల సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు

- ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం -మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రాం రెడ్డి
- మెదక్ పార్లమెంట్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య



అక్షరవిజేత,గజ్వేల్ /మార్కుక్ : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం నుండి బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ బయలుదేరిన బీజేపీ శ్రేణులు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి, సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య మాట్లాడుతూ మెదక్ పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే బీజేపీ బూత్ స్థాయి నాయకుల కార్యకర్తల సమావేశం లో పాల్గొనడం కోసం మర్కుక్ మండలం నుండి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరుగుతుందని రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని భారతదేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రమేష్, మండల బిజెపి ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, తిరుపతి రెడ్డి, బీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్,బి జె వై ఏం అధ్యక్షుడు మధు,కుంట సత్యం,చంద్రం, ఈశ్వర్,శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని అసెంబ్లీ కోఆర్డినేటర్ గా ఎరవెల్లి విలాసరావు ఎంపిక

-తన ఎంపికకు సహకరించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విలాస్ రావు



అక్షరవిజేత,మహదేవపూర్: రానున్న ఎంపీ ఎలక్షన్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మంథని అసెంబ్లీ కో–ఆర్డినేటర్గా ఎర్రవెల్లి విలాస్ రావును లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మంథని అసెంబ్లీ కోఆర్డినేటర్ గా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన ఎర్రవెల్లి విలాస్ రావు ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి నియమించడం జరిగింది.తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి దుద్దిల్ల శ్రీను బాబు కి విలాస్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏడు అసెంబ్లీ స్థానాలు ఉన్న పార్లమెంట్ పరిదిలో మంథని నుండి అత్యధిక మెజారిటీ తెచ్చేలా అలానే పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీకి కనుకగా ఇవ్వనున్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ%శీ% మంథని అసెంబ్లీ కో – ఆర్డినేటర్ ఎర్రవేల్లి విలాస్ రావు తెలిపారు.

# అల్లా దయతో ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవాలి.

-గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి : అల్లా దయతో ఈ సంవత్సరం రైతులు ఇతర వర్గాల వారు సుఖ సంతోషాలతో వెలగాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం గద్వాల పట్టణం రాఘవేంద్ర కాలనీలో గల ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు. తెలంగాణ రాష్ట్రం గద్వాల ప్రాంతంపై అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గద్వాల మండలం, గోనుపాడు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, గద్వాల పిఎసిఎస్ చైర్మన్ సుభాన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్ కుమార్ జడ్పిటిసి రాజశేఖర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, మురళి, నరహరి శ్రీనివాసులు, విష్ణుప్రియ దౌలు, పట్టణ అధ్యక్షులు గోవింద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ పి గార్డెన్స్ లో నేడు (శుక్రవారం ) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు సూరిబాబు, నాతరి స్వామి, పద్మారెడ్డి లు మాట్లాడుతూ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం పరిధిలోని మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి సీతక్క, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్కుమార్ తో పాటు పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హాజరవుతారని వివరించారు. అధిష్టానం నిర్ణయించిన ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు అంతా ఏ విధంగా ఐతే కలిసికట్టుగా పనిచేస్తున్నారో అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త అందరూ సమన్వయంతో పనిచేసి గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# చేబర్తి లో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



అక్షరవిజేత,గజ్వేల్ /మార్కుక్ : మహాత్మా జ్యోతి రావు పూలే చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని జెడ్పిటీసీ మంగమ్మ రామచంద్రం, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్ అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి లో గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జాలని యాదగిరి, కో కన్వీనర్ కనకరాజు, స్వేరో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో సావిత్రి భాయి జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే అదర్శనీయుడు అని, విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని ఆనాటి కాలంలోనే ప్రతి ఒక్కరికి విద్యను నేర్పడానికి విశేషంగా కృషి చేశారని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని యువత ఒక లక్ష్యం ఎంచుకొని దానికోసం కృషి చేయాలని జీవితంలో స్థిరపడి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,నాయకులు గ్యార మల్లేష్, గుడాల శేఖర్ గుప్తా, ర్యాకం యాదగిరి,రాంబాబు, కొండ యాదగిరి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



అక్షరవిజేత,నేలకొండపల్లి : నేలకొండపల్లి మండలంలోని కోరట్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్.సైదా వారి ఇంటి వద్ద ఇచ్చిన విందు ను డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, మంకెన రామక్రిష్ణ,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,రేగురి హనుమంతరావు,దోసపాటి శేఖర్,కోత్తపల్లి సుబ్బయ్య, యడవల్లి నాగరాజు,లంజంపల్లి వీరబాబు,గట్టిగుండ్ల విజయ్, మహబూబ్ పాషా, సోహెల్, అజీద్, సైధు, రియన్, పాషా, నాగుల్ పాషా,జానీ, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న లేళ్ల వెంకటరెడ్డి



అక్షరవిజేత,జూలూరుపాడు : ముస్లింల అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నేత, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయులు షేక్ సిద్ధిఖ్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఆయనకు సిద్ధిఖ్ కుటుంబ సభ్యులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకునే రంజాన్ వేడుకల్లో పాల్గొనడం సంతోషం కలిగించిందన్నారు. రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా దయ, కరుణ ఎల్లవేళలా ఉండి వర్షాలు సంవృద్ధిగా కురుసి పాడిపంటలు పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, ధారావత్ రాంబాబు, యల్లంకి చిన్న నాగేశ్వరావు, నర్వనేని పుల్లారావు, యల్లంకి పుల్లయ్య, మాచినేని సత్యనారాయణ, సిరపురపు కృష్ణయ్య, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మిరియాల కిరణ్ కుమార్, పాత్రికేయులు మోదుగు ప్రభాకర్, ఆదాం, దుర్గారావు, నాయకులు మర్రి నరసింహారావు, కాకటి నాగేష్, పనితి వెంకటేశ్వర్లు,మైపు శీను, గోలి సెల్వరాజు, అనగంటి లక్ష్మీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి ఈద్గా ప్రార్థన ల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి

- నేలకొండపల్లి, ఖమ్మం నగరంలోని ముస్లిం సోదరుల ఇండ్లకు వెళ్ళి శుభాకాంక్షలు



**అక్షరవిజేత,నేలకొండపల్లి :** ముస్లిం సోదరుల అతి పెద్ద పండుగ రంజాన్ పర్వదిన వేడుకల్లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలోని ఈద్గాలో జరిగిన ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అప్పటి సర్పంచ్ నల్లపునేని అప్పారావు హయాంలో ముస్లిం సోదరుల కోరిక మేరకు 2010లో ప్రభుత్వ స్థలాన్ని ఈద్గాకు కేటాయించగా ఆ స్థలంలో ప్రతి ఏటా రంజాన్ పర్వదినం సుమారు 5 వేల మందికి పైగా ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొనారు. అనంతరం నేలకొండపల్లి, ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముస్లిం సోదరుల ఇండ్లకు వెళ్లి ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలను తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**అక్షర విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో శివాజీ చౌక్లో గురువారం రోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిట్లం మండల శాఖ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజికవేత్త, సంఘసంస్కర్త, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ జాతీయ సంఘం మండల అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు నీలకంఠ సంతోష్ ఎంపీపీ కవిత విజయ్ వైసీపీ లక్ష్మారెడ్డి మండల కార్యదర్శి అశోక్ రాజ్ యూత్ సభ్యులు సాయికిరణ్ రిటైర్డ్ ఉపాధ్యాయులు దయానంద్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు సన్నుల మధు కృష్ణ జోన్న శ్రీనివాస్ రెడ్డి , గాండ్ల సత్యం,,నవీన్ ఏరా రమేష్ సుదర్శన్ గౌడ్ బాబా గౌడ్ రాఘవేంద్ర గౌడ్ మంచి శశిధర్ సభ్యులు, కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి రావు పూలే వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం అండ్ వాసరి లింగారావు



**అక్షర విజేత కొండపాక :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు అణగారిన వర్గాల మహిళల్లో విద్య అభ్యున్నతి కొరకై పాటుపడిన భారతదేశపు మొట్టమొదటి గురువు మహాత్మ జ్యోతిబాపూలే 197వ జన్మదిన వేడుకలు కొండపాక మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళల్లో విద్య యొక్క ప్రాముఖ్యతను ఆ రోజుల్లో సొంతంగా పాఠశాల నెలకొల్పి వారి విద్యాభ్యోన్నతి కోసం పాటుపడ్డ గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, కొండపాక గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ఆరె భాస్కర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాల సురేందర్ ముచ్చర్ల రమేష్, రేపాక రాజు నల్ల మల్లేశం ఎర్రబోయిన బాల నర్సు కొమ్ము కిష్టయ్య మంచాల ఐలయ్య మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**అక్షర విజేత, మధిర :** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించడం జరిగింది కార్యవర్గ సభ్యులు షేక్ సుకూర్ మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫీత్ర వంటి విలువైన సేవ నియమాలను పాటిస్తూ దానధర్మాలు చేస్తూ నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్ష చేస్తూ సామాజిక ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి నిదర్శనమైన పరమ పవిత్రమైన పండుగ రంజాన్ అని ఈ పండుగను కుల మతాలకు అతీతంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరం అంటూ సుకుర్ సభ్యులందరికీ కీర్ పాయసం అందించారు ఈ సందర్భంగా సభ్యులందరూ సుకూర్ గారి కుటుంబానికి మరియు ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులతోపాటు కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు .

## ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం




**అక్షర విజేత, మధిర :** భానుడి ప్రతాపంతో గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతుండగా పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మధిర ఆర్టీసీ బస్సు ప్రాంగణంలో దాతలు కోన కనెక్షన్స్ శివాలయం రోడ్, అభి హాసిని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బొల్లెద్దు సంధ్య, ఆర్టీసీ కండక్టర్ అరుణ కుమారి ఆర్థిక సహకారంతో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లికార్జున రావు చేతులు మీదుగా ప్రారంభించగా మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్రావు, ముద్దిశెట్టి రామచంద్రరావు, మెకానికల్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్వరరావు ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు, చారుగుండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు, రెవరెండ్ దోర్నాల యేసు పాదం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మధిర పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది అనాథలకు అభాగ్యులకు తోడుగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత లను ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

## రంజాన్ వేడుకల్లో శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లో రంజాన్ పండగ సందర్భంగా దర్గాలోని వేడుకల్లో స్థానిక కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్ మరియు అర్కల అనంత స్వామి తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా దర్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్, మరియు నాయకులు తిరుమలేశ్, ఉస్మాన్, జాకీర్, మోర హరీష్, మరియు నాయకులు మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రంగా వెంకటేశ్వర్లు, సుగుణవతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**అక్షర విజేత, మధిర :** మధిర పట్టణంలో ఆర్ వి కాంప్లెక్స్ వద్ద రంగా వెంకటేశ్వర్లు సుగుణావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆర్ వి కాంప్లెక్స్ అధినేత రంగా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తిరువేదుల వెంకటేశ్వర్లు, ఎమ్మెస్ బ్రదర్స్ శ్రీను ,గుర్రం నరసింహారావు, అఖిల్ రెడ్డి ,తిరువేదుల రమేష్, ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## కుత్బుల్లాపూర్ లోని పలు ప్రాంతాల్లోని ఈద్గాల వద్ద నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంటీ గ్రౌండ్స్, వెంకట్ రాంరెడ్డి నగర్, గురుమూర్తి నగర్, గాంధీనగర్ విజయనగర్ కాలనీ, ప్రాంతాలలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అల్లా రక్షణ, కరుణ, మీ అందరికీ సహాయ సహకారాలతో నాకు మూడవసారి 85576 ఓట్ల భారీ మెజార్టీతో విజయాన్ని అందించినారు. రానున్న రోజుల్లో పెండింగ్ లో ఉన్న ఈద్గాల నిర్మాణం కొరకు స్థలం కేటాయింపు వంటి పనులను పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఎత్తరి మారయ్య, మైనారిటి నాయకులు అబ్దుల్ ఖాదర్, అలీ, రషీద్, హర్షద్, హఫీజ్, మతీన్, హమీద్, అక్బర్, అలావుద్దిన్, ఆసిఫ్, గౌస్ బాయ్, షకీర్, సంక్షేమ సంఘాల సభ్యులు సతీష్ గట్టోజీ, జల్ద లక్ష్మీనాథ్, బాలు నేత, నాయకులు లక్ష్మణ్, సోను, కార్తీక్, రమ్మీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే.

-ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పూలే జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావు పూలే కు దక్కింది అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పక్కన అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, లక్ష్మీ రవి యాదవ్, మండల యువజన అధ్యక్షులు రవి కిరణ్, ఖిల్ల ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్ ఈ గోపాల్పేట్ సాయి చరణ్ రెడ్డి, చీర్ల శేఖర్, మనీగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరవిజేత,కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలో స్థానిక చౌరస్తాలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి కోట్ల జగదీష్, పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారంభించారు ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు అనంతరం కోట్ల జగదీష్ ని అభినందించారు ఈ కార్యక్రమంలో పీఏసీసి చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, ఆలంపల్లి నరసింహ, జాల నరసింహారెడ్డి,వేమన్ రెడ్డి, కైసర్ ఖాన్, బోడిగే శంకర్, వరికుప్పల శ్రీను అందుగుల ముత్యాలు పెద్దిశెట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



**అక్షర విజేత కొండపాక :** గజ్వేల్ నియోజకవర్గం లోని పాలు గ్రామాలలో ఈద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆహ్వానం మేరకు వారి తో కలిసి తేనీటి విందు లో పాల్గొని సరదాగ వారితో ముచ్చటించిన %భూజజ% అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కుకునూర్ పల్లి మండల్ లకుదారం గారామాలతో పాటు నియోజక వర్గ ముస్లీం కుటుంబ సభ్యుల అందరికీ ఈద్ ముభారక్ తెలియ జేశారు ఆయన తో పాటు తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా %బాజ% డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ %చీూఖ×% రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ %×చీూఖజ% జిల్లా అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్. కిసాన్ కాంగ్రెస్ కొండపాక మండల అధ్యక్షులు పర్శారాములు %చీూఖ×% జిల్లా కార్యదర్శులు కుంచెం రవి కొమ్ము భాను కొండపాక గ్రామ అధ్యక్షులు బుద్ధి రమేష్ కపిల్ శ్రావణ్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావ్ పూలె 198 వ జయంతి వేడుకలు



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సేవాసదనం నందు మహాత్మా జ్యోతి రావ్ పూలె 198 వ జయంతి వేడుక కార్యదర్శి, సహా అధ్యక్షులు, కోశాధికారి అంకం చంద్రమౌళి, గంగిడి దామోదర్ రెడ్డి, పంగునూరు లింగయ్య ఆధ్వర్యంలో పూలె చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్బంగా కార్యదర్శి అంకం చంద్రమౌళి పూలె గారి గొప్పతనం, సమాజసేవ, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు వారు చేసిన సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి కార్యవర్గం సభ్యులు గుమ్మడవల్లి కోటయ్య, వనం బుచ్చయ్య, సమాచార హక్కు చట్టం సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 197 జయంతి వేడుకలు



**అక్షరవిజేత,గజ్వేల్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు అణగారిన వర్గాల మహిళల్లో విద్య అభ్యున్నతి కొరకై పాటుపడిన భారతదేశపు మొట్టమొదటి గురువు మహాత్మ జ్యోతిబాపూలే 197వ జన్మదిన వేడుకలు కొండపాక మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళల్లో విద్య యొక్క ప్రాముఖ్యతను ఆ రోజుల్లో సొంతంగా పాఠశాల నెలకొల్పి వారి విద్యాభ్యోన్నతి కోసం పాటుపడ్డ గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు, కొండపాక గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ఆరె భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాల సురేందర్, ముచ్చర్ల రమేష్, రేపాక రాజు, నల్ల మల్లేశం, ఎర్రబోయిన బాల నర్సు, కొమ్ము కిష్టయ్య, మంచాల ఐలయ్య మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

**అక్షర విజేత,మంచిర్యాల ప్రతినిధి:** బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో మాదిగ హక్కుల దండోరాపట్టణ అధ్యక్షులు ఎనగందుల శివాజి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు హాజరయ్యారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అన్నారు. భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావుకు దక్కింది అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగారపు రమేష్, జిల్లా ఇన్చార్జ్ దాసరి బానయ్య, గౌరవ అధ్యక్షులు ఆరేపల్లి రమేష్, పట్టణ



అధ్యక్షులు ఎగందుల శివాజి ఉపాధ్యక్షులు భోగె రాజం, కార్యదర్శి సంగే సారయ్య శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మధిర శ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిరం నూతన పాలకమండలి ప్రమాణస్వీకారము



**అక్షర విజేత, మధిర :**
మధిర పట్టణం, చెరుకుమల్లి వారి వీధిలోనున్న శ్రీ వేణుగోపాల స్వామి గీతామందిరం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమం ఈరోజు ఉదయం గీతామందిరంలో ఘనంగా జరిగింది. మధిర వర్తకసంఘం వెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, గీతామందిరం నూతన పాలక కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా హాజరయిన మధిర అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతురావు, ముత్తవరపు వెంకటయ్య, కపిలవాయి జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకు నూతనంగా ఏర్పడిన కమిటీ ఇతోధికంగా కృషిచేయాలని కోరుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు గొండేల సూర్యప్రకాశరావు, కార్యదర్శి మాణిక్యాలరావు, కోశాధికారి వేమూరి సునీల్ మాట్లాడుతూ, దాతల సహాయంతో స్వామి వార్లకు మకర తోరణాలు, గాజు గది, ఉయ్యాల మండపం తదితర ఏర్పాట్లు చేయటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గణపతి స్వామికి మకరతోరణం తన శ్రీమతి పేరిట ఏర్పాటు చేస్తానని గొండేల సూర్యప్రకాశరావు తెలిపారు. పూర్వపు పాలకమండలి అధ్యక్షుడు కర్లపూడి వాసు మాట్లాడుతూ, తన హయాం లో గీతామందిరం నిర్మాణం జరగటం అదృష్టమని, సహకరించిన దాతలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, టిడిపి నాయకులు గడ్డం రమేష్, బిఆర్ యస్ నాయకుడు కనుమూరి వెంకటేశ్వర్లు, ఈదర మోహన్ రావు,కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు, టీ వి రెడ్డి, న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కోనా జగదీష్, నేరెళ్ల శ్రీనివాసరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రమాదేవి, వంకాయలపాటి శ్రీనివాసరావు, తేళ్ల వాసు, బ్రహ్మానందం, వేములపల్లి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

**నూతన పాలకమండలి:**

అధ్యక్షుడు:
గొండేల సూర్య ప్రకాశరావు
ఉపాధ్యక్షులు:
1.శీలం వెంకటరెడ్డి
2.కోమటీడి శ్రీనివాసరావు
3.మండదపు శ్రీనివాసరావు
4.కళ్యాణపు సుబ్బారావు
5.నున్నా బ్రహ్మ రెడ్డి
6.కేతేపల్లి కోటేశ్వరరావు
ప్రధాన కార్యదర్శి:
గోనుగుంట్ల వెంకట మాణిక్యాలరావు
సంయుక్త కార్యదర్శులు:
1.గూడెల్లి సత్యనారాయణ
2.బండారుపల్లి వెంకట నారాయణ
అదనపు కార్యదర్శి:
మహంకాళి వెంకట శ్రీనివాసరావు
సహాయ కార్యదర్శి:
మహంకాళి రామకృష్ణ తిలక్
కోశాధికారి:
వేమూరి సునీల్ కుమార్
గౌరవ సలహాదారులు:
1.కర్లపూడి వాసు
2.వేముల ఆంజనేయులు
3.బిక్కి కృష్ణ ప్రసాద్
4.కపిలవాయి జగన్ మోహన్ రావు
5.ముత్తవరపు వెంకటేశ్వరరావు
6.చెరుకూరి నాగార్జున
7.చెరుకూరి కృష్ణారావు
8.నున్నా కృష్ణ ప్రసాద్
కార్యవర్గ సభ్యులు:
1.జంగాల మధు
2.బాజినేని నాగరాజు
3.నంబూరి వాసు
4.కొల్లి నరసింహారావు
5.పంగా వెంకట శివరామకృష్ణ
6.వాసిరెడ్డి ఈశ్వరరావు
7.అమ్మబాలకర ఆంజనేయులు
8.గుదే రాము
9.కొండవీటి నారాయణరావు
మహిళా కార్యవర్గ సభ్యులు:
1.పెరుమాళ్ళ దుర్గారాణి
2.ఈదర కళ్యాణి
3.జమ్ముల శిరీష
4.చిరుమామిళ్ళ విజయరాణి
5.గుర్రం యశోద
6.కళ్యాణపు లక్ష్మి

గీతామందిరం అర్చకులు:
1.రాయప్రోలు కృష్ణ ప్రసాద్ శర్మ
2.రాయప్రోలు విజయ్ కుమార్ శర్మ

ప్రమాణ స్వీకానంతరం, వేముల తిరుపతి రావును, ముఖ్య అతిథులను కర్లపూడి వాసు, సూర్య ప్రకాశరావు, మాణిక్యాలరావు, వేమూరి సునీల్ లు దుశ్శాలువతో సత్కరించి స్వామి ప్రసాదం అందచేసారు. అర్చకులను నూతన వస్త్రాలతో, దుశ్శాలువలతో సత్కరించారు. చివరగా పూర్వపు అధ్యక్షుడు కర్లపూడి వాసును నూతన పాలకమండలి ఘనంగా సత్కరించింది.

# గోనుపాడు ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరిత

**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :**
గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామంలోని రంజాన్ మాసం పురస్కరించుకుని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరయ్యారు అనంతరం జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వహించి పండుగ జరుపుకోవడం అల్లా దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగ ముస్లిం,మైనారిటీ మిత్రులందరు ఘనంగా జరుపుకోవాలని ఆకాంకిస్తూ ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు సరితమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు..గోనుపాడు ముస్లిం సోదరులు ఈద్గా వద్ద కంపౌడ్ ఏర్పాటుకు కృషి చేయాలని వినతిపత్రం సరితమ్మ ముస్లిం, మైనారిటీ సోదరులు కోరారు,ఇందుకు సరితమ్మ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు చేయిస్తామన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం, మైనారిటీ ప్రజలకు అండగా ఉండి, సంక్షేమ ఫలాలు అందజేసేందుకు తనవంతు కృషి ఉంటుందని సరితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,మధుసూదన్



బాబు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, డిటిడిసి నర్సింహులు, నాగేంద్ర యాదవ్,నాగ శంకర్,భాస్కర్ యాదవ్, తుమ్మల నర్సింహులు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,పెదొడ్డి రామకృష్ణ, బి.ఆర్.ఇమ్మనేయిల్, కొత్త గణేష్,దడవాయి నర్సింహులు, ఇనుక పరుశరాముడు,రాజనరసింహ(చిరు), జమ్మిచేడు రాము,రవి,భాస్కర్, కుంటల రవి,మద్దిలేట్టి, రాజశేఖర్, ఆంజనేయులు,ఖాజా, కిషోర్ యాదవ్, బంగి నవీన్, ఆంజనేయులు, బలరాముడు, గోవింద్,కుమ్మరి నారాయణ,సత్యం, దాసు,రాజు, తదితరులు ఉన్నారు.

# కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించిన రామకోటి సంస్థ



**అక్షర విజేత గజ్వేల్ :**
భద్రాచల దేవస్థాన పిలుపు మేరకు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం వారు కోటి తలంబ్రాల దీక్షను వాడ వాడలా ఓ యజ్ఞంలా నిర్వహిస్తున్నారు సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గురువారం నాడు కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు భక్తులకు గోటి తలంబ్రాల (వడ్లు) అందజేసి 3గంటల పాటు రామనామ స్మరణ చెపిస్తూ గోటితో ఓడ్లను ఒలిపించి తలంబ్రాలు తయారు చేయించారు. ఈ తలంబ్రాల్లే సీతారాముల కళ్యాణానికి ఉపయోగిస్తారన్నారు. గోటి తలంబ్రాల తయారుచేసి భక్తులు మాట్లాడుతూ ఇంతటి మహా భాగ్యం మాకు కలిగించి మమ్మల్ని కూడా భద్రాచల సీతారాముల కల్యాణంలో వాడే తలంబ్రాలు మాచే తయారు చేయించి భాగస్వాములను చేయించినందుకు రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు నాతెలిపారు. ఈ కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి భిక్షపతి, దూభకుంట మెట్రాములు, కాపర్తి వైకుంఠ, మర్యాల శ్రీనివాస్, దూబకుంట ప్రభాకర్ పాల్గొన్నారు.

# ములుగు మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి క్యాలెండర్ పంపిణీ



**అక్షర విజేత గజ్వేల్ :**
గజ్వేల్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లాములుగు మండల కేంద్రంలో జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్ వారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ క్యాలెండర్ ను ఇంటి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ను గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయేఎంపీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయ%శీ% అని భారతదేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పల్లె రమేష్ యాదవ్ జిల్లా నాయకులు మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి ములుగు 236విలేజ్ భూత అధ్యక్షుడు రమేష్ ములుగు 238 భూత అధ్యక్షుడు కొలువురు స్వామి వినోద్ భాను మణికంఠ వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం



**అక్షర విజేత రాయికల్ :**
రాయికల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే'198'వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా: శ్రావణి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బోగ శ్రావణి మాట్లాడుతూ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సమకాలిన సామాజిక రుగ్మతలను, కుల వివక్ష, అంటరానితనాన్ని రూపుమాపడం కోసం, అన్నగారిన వర్గాల కోసం పోరాటం చేసినా మహనీయుడు పూలే, ఆయన బాలికల విద్య, స్త్రీ హక్కులు, వితంతుల పునర్వివాహానికి కృషిచేసిన మహనీయుడని, బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం, సాధికారతకు పరితపించిన సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే మనకు ఆదర్శనీయమన్నారు. పూలే సతీమణి సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళలకు, అణగారిన బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ఆమె ప్రసిద్ధి చెందారని, జ్యోతిరావు పూలే బాలికల కోసం1848వ సం:లో మొదటిపాఠశాలను మహారాష్ట్రలోని పూణే పట్టణంలో స్థాపించారని భోగ శ్రావణి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వేణు, మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి కళావతి, భూపతిపూర్ గ్రామ ఫ్యాక్స్ చైర్మన్ ముత్యంరెడ్డి, శ్రీకాంత్, శ్రీ శ్రీనివాస్, సతీష్, సంజీవ్, ఎస్. సతీష్, మల్లారెడ్డి, రాము, శంకర్, సుమన్, రామకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:**
తాండూర్ మండలం ఐబి చౌరస్తాలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి 197 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ నాటి సమాజంలోని అసమానతలు, ఆ విద్య, అజ్ఞానాలకు కుల వైశ్యమ్యాలు కారణమని, ముఖ్యంగా ఆనాటి సమాజంలో స్త్రీ వెనుకబాటు తనానికి, అణిచివేతకు విద్యా జ్ఞానం లేకపోవడం ప్రధాన కారణం అని గ్రహించి స్త్రీ విద్య కోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అన్నారు. సమాజంలోని అసమానతలను పోగొట్టటానికి, అలాగే స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్షతను తొలగించడానికి ఆయన విశేషంగా కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కొండు వెంకటరమణ రావు, ప్రకాష్, దుర్గం నాన్నయ్య, బొల్లం రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# 100 లీటర్ల నాటు సారా పట్టివేత -ఎస్సై చంద్రశేఖర్

**అక్షర విజేత జీలుగుమిల్లి :**



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ప్రజలను ఉన్నతాధికారులు ఎన్ని మార్లు హెచ్చరించినను, అక్రమ కారుల పరివర్తన మాత్రం మారడం లేదు. జీలుగుమిల్లి మండలం లోని బొత్తప్పగూడెం గ్రామ శివారు లో నాటు సారా తయారీ స్థావరాల పై ఎస్సై చంద్రశేఖర్ అధ్వర్యంలో దాడులు నిర్వహించారు.ఈ క్రమంలో 100 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని,సుమారు 2000 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే గారి 197 జయంతి వేడుకలు



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :**
రామకృష్ణాపూర్ లోని రాజీవ్ చౌక్ వద్ద బహుజన పితామహుడు , సంఘ సంస్కర్త ,సామాజిక తాత్వికుడు , సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసి, బాలికల విద్య ,స్త్రీల హకులకై పోరాడి ,కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి , అణగారిన బడుగు బలహీనవర్గల పీడిత ప్రజల బానిసల విముక్తి కొరకు పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావు పూలే గారి 197 జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా చెన్నూర్ శాసన సభ్యులు డా:వివేక్ వెంకటస్వామి పాల్గొని జ్యోతి రావు పూలే చిత్ర పాఠానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు , టిపిపిసి ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య ,అధికార ప్రతినిది ఒడ్నాల శ్రీనివాస్ , సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ , నీలం శ్రీనివాస్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత బహుజన ఐక్య వేదిక జిల్లా కో ఆర్డినేటర్ పలిగిరి కనకరాజు, సంగ బుచ్చయ్య ,బత్తుల వేణు , గోపతి బాణేష్ , మహిళ నాయకురాళ్ళ సునీత ,కమల.తదితరులు పాల్గొన్నారు

# నిమ్న కులాల అభివృద్ధికి పూలే త్యాగం మరువలేనిది



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**
చెన్నూరు మండలం అంగ్రాజుపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ నిమ్న కులాల అభివృద్ధికి మహనీయుల త్యాగం మరువలేనిదని వారి ఆశయాలను కొనసాగించుటకై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని అన్నారు. మనుస్మృతిని అమలు చేస్తున్న బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించినప్పుడే మహనీయులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడెంకి చందు, సిపిఎం నాయకులు రాతిపల్లి నాగేష్, సిఐటి నాయకురాలు కరింభీ, సిపిఎం నాయకురాలు సంకె రాజ కుమారి, గ్రామవాసులు సరిత, అరుణ, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ,బీజేపీలకు మహిళ లోకం బుద్ధి చెప్పాలి

**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**



చెన్నూర్ పట్టణంలోని కోటబోడ ప్రాంతంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని ఐద్వా అధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు చదువుకునే హక్కు ఉండాలని పోరాడిన పూలే స్ఫూర్తితో గత 10 సంవత్సరాలనుండి అధికారంలో ఉండి కూడ మహిళలు, అడపిల్లలపై జరుగుతున్న దుర్మార్గలు అరికట్టాలెని ఆర్ఎస్ఎస్ ,బీజేపీలకు మహిళ లోకం తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా చెన్నూర్ పట్టణ కార్యదర్శి బోగే నాగ జ్యోతి, కుందారపు లక్ష్మి, బండ అనసూర్య, ముస్కె రమ, మీనుగు దుర్గమ్మ, లావణ్య, రజిత, పూరెల్ల సడవలి,బోగే సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత



# ఉద్యమ నేతకు ఘన నివాళి

**అక్షర విజేత ఎర్రుపాలెం:**



ఉద్యమ నాయకుడుగా పోరాటయోధుడిగా ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరిస్తూ అందరి మనల్ని పొందిన మంచి మనసున్న మారాజు ఉద్యమ పుట్టిన నాటి నుంచి ఊపిరి విడిచే వరకు జాతి సేవలో తరించిన దేవరకొండ పెద్ద వెంకటేశ్వర్లు మాదిగ దశదినకర్మకు విచ్చేసి వారి చిత్రపట్నానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వివిధ రాజకీయ ప్రముఖులు ఎమ్మార్పీఎస్ నాయకులు. ఎర్రుపాలెం మండల కేంద్రమైన ఎస్సీ కాలనీకి చెందిన దేవరకొండ పెద్ద వెంకటేశ్వర్లు మాదిగ ఇటీవల అనారోగ్యంతో మరణించారు గురువారం వారి దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎన్ జె కే యం డైరెక్టర్ దండెం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కల్మషం లేని మమతానురాగాల ప్రేమ మూర్తి అందరిని కలుపుగోలుగా పలకరిస్తూ తన జీవితాన్ని గడిపిన మంచి వ్యక్తి వెంకటేశ్వర్లు అన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబు, ఈ కార్యక్రమాన్ని తమ బుజస్కందాలపై వేసుకొని ముందుండి నడిపించిన ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పార్టీ నాయకులైన మధిర మొండితోక జయకర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,అనుమోలు కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు,ఎంపీపీ దేవరకొండ శిరీష, చిరంజీవి,తెలుగుదేశం నాయకులు దోమందుల సామేలు మిత్ర బృందం, స్థానిక నాయకులు,బంధువులు,స్నేహితులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జోహారు అర్పించారు

# వనపర్తి జిల్లా లో ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

**-ఈద్గా దగ్గర భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు.**

**-ముస్లిం లకు ఈద్ ముబారక్ చెప్పిన ఎమ్మెల్యే మేఘారెడ్డి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :**



వనపర్తి జిల్లా లో గురువారం భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలో ని ముస్లిం లు నూతన వస్త్రాలను ధరించి ఊరేగింపు గా ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు చేశారు. వనపర్తి పట్టణంలో వేలాది మంది ముస్లింలు ఈద్గా దగ్గర కు భారీ గా తరలి వెళ్లారు. అయితే, వివిధ పార్టీ లకు చెందిన నాయకులు ఈద్గా దగ్గర కు వెళ్ళి ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి లు ఈద్గా దగ్గర ముస్లిం సోదరులను కలుసుకుని అప్యాయతతో ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పి కరచాలం చేశారు. అదే విధంగా బీఆర్ ఎస్ , బిజెపి, టీడీపీ హా , అఖిల పక్ష ఐక్య వేదిక నాయకులుహా హొహిందూ ముస్లిం లు భాయి భాయి అంటూ పలుకరించుకుని ఆనందం పంచుకున్నారు."ఈద్ ఉల్ ఫితర్" వేడుకలను వనపర్తి జిల్లాలోని ముస్లిం ఈద్గా దగ్గర అందరు ఆనందముగా జరువుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలహా అనంతరంహా జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం లు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇంటిలిపాధి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్నిహా సేవలను మించిన మానవ సేవ అత్యునతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకికవాదమునకు, మతసమరస్యానికి ప్రతికగా నిలుస్తుందని వివిధ పార్టీ ల నాయకులు చెప్పారు.హా ముస్లిం పవిత్ర గ్రంధము ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుకరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షనతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్ర పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి ,చిన్నారెడ్డి లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, చీర్ల చందర్, బీ.కృష్ణ, కిరణ్ కుమార్, సతీష్ యాదవ్,హా బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాం, వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరంలో 60 మందికి పరీక్షలు



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి :**

లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని శాంభవి ఐ విజన్ సెంటర్ ఆవరణంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ఐదుగురికి శుక్లాలను గుర్తించారు. మరికొంత మందిలో వేరే సమస్యలు గుర్తించారు. వారిలో హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న వారిని శరత్ మాక్సి విజన్ ఐ హాస్పిటల్ హనుమకొండ మరో ఏడుగురిని ల్లయన్స్ బెల్లంపల్లి ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేశారు. ఐదుగురిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనంలో ఎలాంటి రవాణా ఖర్చులు లేకుండా తరలించామని కంటి పరీక్షా నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు. కార్యక్రమంలో 320.జి. జోనల్ చైర్ పర్సన్ లయన్ రాయమల్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ సింగరేణి క్లబ్ సెక్రటరీ లయన్ చక్రపాణి, లయన్ పెద్ది రాజేందర్, లయన్ నల్మా సంతోష్, కాంట్రాక్టర్ చిప్ప అజయ్ కుమార్ శరత్ మాక్సిజన్ కంటి పరీక్ష నిపుణులు అశోక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సన్నిధిలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవములు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండల పరిధిలోని చిన్న తిరుపతిగా పేరుగాంచిన స్వయంభు జమలాపురం దివ్య క్షేత్రంలో వసంత నవరా రాత్రి బ్రహ్మోత్సవములు గురువారం మూడోరోజు అత్యంత భక్తిశ్రద్ధలతోనిర్వహించారు.సకల దేవతలను,ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవం తిలకించేందుకు ఆహ్వానిస్తూ స్వామివారి వాహనరూపుడైన గరుడ స్వామి వారిని ప్రత్యేక పూజలుసల్పీ ధ్వజారోహణం నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవప్రాత:కాల అర్చనలు,సహస్రనామార్చనలు గోపూజ వంటి వైద్య క్రియలతో పాటు బలిహరణ కార్యక్రమం చేపట్టారు.ధ్వజారోహణ సమయంలో గరుడ స్వామి వారికి నివేదించిన గరుడ ముద్దా ప్రసాదమును సంతానం కోరుకునే భక్తులకు ఒదించారు. స్వామివారి ఉత్సవాల తిలకించిన భక్తులందరికీ అన్న ప్రసాదవితరణచేశారు. సాయంకాలం 5.30 నుండి మయూర వాహనంపై స్వామివారు ఉభయ దేవరులై న అలివేలుమంగా పద్మావతి సమీతుడై గిరి ప్రదర్శన గావించినారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి, వ్యవస్థాపకులు కుటుంబ సభ్యులు ఉప్పల వెంకట జయదేవశర్మ,ఆలయ పర్యవేక్షకులు కే విజయకుమారి, ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్,ఉప ప్రధాన అర్చకులు విజయ దేవశర్మ, అర్చకులు రాజీవ్ శర్మ,ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది గ్రామస్తులు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం జమలాపురం వారు తమ ఆటపాటలతో భక్తులను ఆనంద పర్వసులను చేశారు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

**-ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు.**

**అక్షర విజేత తల్లాడ:**



ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో తల్లాడలో జరుపుకున్నారు. 30 రోజులు పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో ముస్లిం సోదరులు గురువారం రంజాన్ వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు ఒకరినొకరు అలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా పేదలకు పలు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. తమ స్వగృహాలకు పిలిచి ఆతిధ్యాన్ని స్వీకరించారు. వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తల్లాడలో ముస్లింల సదర్ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్, మాజీ సదర్ గాలిబ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల కో ఆప్షన్ పదవి సందర్భంగా ఈసూబ్ కు, ముస్లింల స్మశానవాటికను పూర్తిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించిన మాజీ సదర్ గాలిబ్ లకు సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు జానీపాషా, జానీ, డ్రైవర్ ఈశోబ్, బాబా, నిజాం, నాగులు మీరా, ఉద్దండ్, టైలర్ బాబు, జానీ, అల్తాఫ్, మున్నా, బడే మియా, యాకూబ్ పాషా, సైదా, రహీమ్, అన్వర్, ముజీద్ మౌలీ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడు

**- జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు . గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, బిసిడిఓ కే.ఉపేందర్, ఎ.ఓ అమరేందర్ కృష్ణ, ఏబిసిడిఓ, భీమరాజు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్, బి.సి వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి వేడుకలు



**అక్షరవిజేత, దేవరకొండ :**

దేవరకొండ పట్టణం లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతి రావ్ పూలే 198 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా సత్కరించి, నివాళులు అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా బిసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే సామాజిక తత్వవేత్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు, అస్పృశ్యత నివారణకు నిరంతరం శ్రమించిన మహాత్ముడు. నేటి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని బహుజనులు అందరూ ఐక్యమై రాజ్యాధికారం కోసం పోరాడాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బిసి సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి బాస్కారాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణమాచారి, బి సి టి ఏ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు రాజ్ మల్ల నాగయ్య ముదిరాజ్, టి ఎమ్ ఎస్ డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు,%దీజ% సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పున్న శ్రీను, స్వర్ణ కారుల సంఘం అధ్యక్షుల సరిగిద్దె విటాలాచారీ, ఆర్య వైశ్య సంఘం నాయకులు ఆలంపల్లి శ్రీనివాస్,పున్న వెంకటేష్, శ్రీనివాస్ చారి, వనం బుచ్చయ్య, అంకూరీ అశోక్, పెరికేటి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు పుస్తకాలు అందజేత



**అక్షరవిజేత మహబూబాబాద్ :**

మహబూబాబాద్ జిల్లా స్థానిక మహబూబాబాద్ పట్టణంలోని ఎస్సి స్టడీ సెంటర్లో కోచింగ్ నేర్చుకుంటున్న గ్రూప్ 1 2 3 బాల బాలికలకు మహాత్మా జ్యోతి బాపులే జయంతి సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ సారథ్యంలో మహనీయుల పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా మహిళా స్త్రీ విద్య కోసం స్వేచ్ఛ సమానత్వం కోసం సామాజిక మార్పు కోసం చైతన్యపరిచిన గొప్ప మహనీయులు జ్యోతిబాపూలే అని అన్నారు.వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించి మూఢాచారాలను వ్యతిరేకంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సతీసాగమనానికి వ్యతిరేకంగా పోరాట బాటలు వేసిన పూలేఅని అన్నారు.మానవ హక్కుల కోసం విముక్తి కోసం స్త్రీ విద్య కోసం పోరాడిన సంఘసంస్కర్త అని కొనియాడారు.వారి అడుగుజాడలో గత40సంవత్సరములుగా నడుస్తూ ఆశయం కోసం సమాజ మార్పు కోసం వారు చేసిన బాటలో నడుస్తూ మహనీయుల జీవిత చరిత్రలో కళాశాలలో వసతి గృహాలలో పాఠశాలలో గ్రామాల్లో చైతన్య సదస్సు ఏర్పాటు చేయడమే కాకుండా వారి జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేయూపిఎస్ డి రామ్మూర్తి, న్యాయవాదివాసం ఆనంద్, హెచ్, డబ్ల్యు,ఓయాదాద్రి ధనలక్ష్మి,వీరభద్రం,బోడ వినోద్ కుమార్ కోచింగ్ నేర్చుకుంటున్న బాల బాలికలు బాలికలు బాలి పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ విఠల్ నాయక్ కుటుంబానికి మనోధైర్యం కల్పించిన ఆపద్బాంధవుడు.!!

**-జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండలంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ తాజా మాజీ ఉపసర్పంచ్ విఠల్ నాయక్ ఇటీవల యాక్సిడెంట్లో ప్రమాదంలో మోకాళ్ళ సర్జరీ అయినందున పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యుడు, జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,తన ఆరోగ్యం గురించి తెలుసుకొని హాస్పిటల్ ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. తనకేదన్న సాయం కావాలన్నా నేనున్నానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,యూత్ ప్రెసిడెంట్ మాలోత్ బాలు నాయక్, రవి నాయక్,హనుమనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే స్త్రీ అభ్యున్నతి సాధ్యం జ్యోతిరావు పూలే

**అక్షర విజేత జీలుగుమిల్లి :**

బహుజన మహనీయుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విద్యతోనే బహుజనులు అభివృద్ధి చెందుతారని విశ్వశించి విద్యాలయాలను స్థాపించి, విద్యను బహుజనులకు, అంకితం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకను జీలుగుమిల్లి మండల వైసిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు, ప్రజలు,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలఅధ్యక్షులు చందా ప్రసాద్, బీసీ నాయకులు చిట్టిబొమ్మ శ్రీను వాసరావు , దళిత నాయకులు కుమ్మరి టోనీ, గుమ్మళ్ళ నాగ దుర్గారావు, వెంకన్న, బుజ్జి, గౌడ సంఘం అధ్యక్షులు కంటే కేశవ గౌడ్, కొప్పుల సాయి, చేపల లక్ష్మణరావు, మాల ఐక్య వేదిక మండల అధ్యక్షులు శిరిశెట్టి రాఘవులు, బొంతు రామారావు, బట్టు సందీప్,తో కలిసి నివాళులర్పించిన తగరం రాంబాబు దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గంధం బోసు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే

- కలెక్టర్ బి ఎం సంతోష్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లుతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ.ఓ వీరబద్రప్ప, బి.సి సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారిణి శ్వేత ప్రియదర్శిని, ఈ.డి ఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు, డి.వై.ఎస్.ఓ బి.ఎస్ ఆనంద్, కలెక్టరేట్, బి.సి వెల్ఫేర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అలగారిన వర్గాల మద్దతు కాంగ్రెస్కే

-మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం.

-తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ మాదిగ, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎంపీ బరిలో నిలిచిన డాక్టర్ మల్లు రవి నీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గాల నుంచి భారీ మెజారిటీతో గెలిపించాలని సతీష్ మాదిగ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు గురువారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్లో గల తన క్యాంపు కార్యాలయంలో ఎన్నికల బ్రోచర్ను విడుదల చేసి విలేకరులతో మాట్లాడారు. నవంబర్లో జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు ఎలా కష్టపడ్డారో నేడు నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కూడా అలాగే ప్రయత్నించాలని మల్లు రవి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు మల్లు రవి ఎంపీగా గెలవడం, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు. మల్లు రవి ఎంపీగా గెలవడంతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పనులు సైతం మనకు నిరాటంకంగా కొనసాగుతాయని, రైల్వే లైన్ ఫారెన్స్ యూనివర్సిటీ లాంటి ఎన్నో కార్యక్రమాలను మనం చేపట్టవచ్చునని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి

-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగుండగాని వేణు



**అక్షర విజేత మరిపెడ :**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు, సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని భావించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకుడు నేతావత్ రవీందర్, మరియు బీసీ సంక్షేమ సంఘం యువ నాయకులు సోమగాని సాయికుమార్ ,గుమ్మడల్లి లింగమూర్తి, తాడూరి రమేష్, కాసబోయిన నాగార్జున, ఏదులపురం ప్రవీణ్, అక్కినపల్లి వెంకట సాయి,బూక్య మేఘనాథ్, పెద్ద పోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు...

## విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ కార్యవర్గ సమావేశం

-పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు

-విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు



**అక్షర విజేత,చొప్పదండి :**

మార్చి 31,2024 రోజున విశ్వబాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొపేషనల్స్ (వోపా) ప్రాథమిక సభ్యత్వ సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులు సామనపెల్లి శంకరస్వామి, ముఖ్య సలహాదారు గాలిపెల్లి బ్రహ్మానందం, అధ్యక్షులు పెద్దపల్లి లక్ష్మణాచారి, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గోవులకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాలిపెల్లి రమేష్, ముమ్మాడి హరికృష్ణ, చిలుకూరి మహేష్, సహాయ కార్యదర్శులు పులిచెర్ల ఆదిశేషాచారి, నర్సింగోజు ఆంజనేయులు, కోటగిరి శ్రీనివాస్, ఇనుగుర్తి మునీంద్రాచార్యులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవులకొండ అనిల్, కార్యవర్గ సభ్యులు ఈదులాయి నాగభూషణం, చిలుకునూరి నవీన్, శ్రీరామోజు మాధవాచారి, నౌండ్ల మహేష్, పాంచాల సత్యనారాయణ, వడ్లూరి బ్రహ్మానందం, సామనపెల్లి శ్రీనివాస్, సామనపెల్లి సుబ్రహ్మణ్యం, గొల్లపల్లి నరేష్ ఎన్నికైనారు. ఈ కార్యవర్గ మొట్టమొదటి సమావేశం గురువారం రోజు చొప్పదండి లోని వీణాధరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాటు చేసుకొని చలివేంద్రం చొప్పదండి లో ఏర్పాటు చేయడం, ప్రావీణ్యంగల 10,11 తరగతుల విశ్వబ్రహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.

## మంథని నియోజకవర్గంలో అట్టడుగుకులాల రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతా

- జడ్పీచైర్మన్ పుట్ట మధు



**అక్షరవిజేత మంథని ప్రతినిధి :**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ భయభ్రాంతులుకు గురి చేస్తోంది.

రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నరు. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతి బాపూలేను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 198 వ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసంగా పిలుస్తున్నారన్నారు. ఈ మాసంలోనే దొడ్డి కొమురయ్య, బాబు జగ్జీవన్రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు జన్మించారన్నారు. వీరంతా సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేశారని, అలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందిరి బాధ్యత అన్నారు. మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. చదువు లేక పోవడం వల్లే అజ్ఞానంతో మనుషలం అనే విషయాన్ని మరిచి పోతున్నామని.. చదువు వల్ల అవమానాలు అర్థమవుతాయని 1848వ సంవత్సరంలో మహాత్మాజ్యోతిబాపూలేకు ఎదురైన ఒక సంఘటన మన దేశ భవిష్యత్తును మార్చిందన్నారు. ఈ దేశంలో అక్షరాలకు దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జ్యోతిబాపూలే చరిత్రన అద్యాయనం చేసి గురువుగా స్వీకరించారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలతో రాజ్యాంగంలో విద్యను హక్కుగా చేశారన్నారు. మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇంకా బానిసలుగా ఉండటానికి కారణం పూలే, అంబేద్కర్ చరిత్రలు తెలియక పోవడమేనన్నారు. దీని వల్ల 3 ఓట్లు ఉన్న ఒకే కుటుంబం రాజ్యమేలుతుందన్నారు. నాకు కుర్చీలు, అధికారం ముఖ్యం కాదని, మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న జాతులకు రాజ్యాధికారం తీసుకు రావాలన్నదే నా లక్ష్యమన్నారు. మహాత్మాపూలేను అవమానించడంతో పాటు బాబా అంబేద్కర్, కొమురంభీం మహనీయుల విగ్రహాలను పెట్టకుండా పోలీస్టేషన్లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్న రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నారన్నారు. అధికారులు శాశ్వతంగా ఒకే ఊరిలో ఉద్యోగం చేయరని.. ఉద్యోగం మాత్రమే శాశ్వతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని పట్టించుకోకుండా ఇలా వ్యవహరించడం సరికాదని ఇది సమాజానికి గొడ్డలి పెట్టులాంటిదన్నారు. తమకు కూడా రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలును అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముంబైలో ఉన్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ స్వగృహమైన రాజగృహాన్ని సందర్శించేందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

## సామాజిక విప్లవకారుడు పూలే



**అక్షరవిజేత మహబూబాబాద్ :**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బిఎస్ యూ జిల్లా ప్రధానకార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమానికి బిఎస్ యూ రాష్ట్ర కన్వీనర్ మంద శశికుమార్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి,విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త,మానవతావాది భారతదేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు అహర్నిశలు కృషి చేశారని,కేవలం విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించి ఆనాడు విద్యా వ్యాప్తి కోసం150పాఠశాలలు స్థాపించి చదువు నేర్పించడం జరిగిందని మహాత్మ జ్యోతి రావు పూలే సావిత్రిబాయి పూలే కు చదువు చెప్పి ఆమె ద్వారా బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి వారికి చదువు నేర్పి వారి అభివృద్ధికి కృషి చేశారని,ఈ రోజు మనం సమాజంలో చదువుకుంటున్నామన్న,అభివృద్ధి చెందామన్న, ప్రపంచ జ్ఞానాన్ని తెలుసుకుంటున్నమంటే ఆ మహానుభావుల త్యాగమేనని అలాంటి వారిని స్మరించుకోవడం మన అదృష్టం మనందరి బాధ్యతని వారన్నారు.అంతే కాదు ఆత్మ జ్యోతి రావు పూలే ఆశయాలు సమాజానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని ఆయన కొనియాడారుమాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొర్రె అనిల్ భాస్కర్ రెడ్డి కోటి కోటి వీరన్న ప్రసాద్ చారి వెంకన్న మొదలగుమాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొర్రె అనిల్ భాస్కర్ రెడ్డి కోటి కోటి వీరన్న ప్రసాద్ చారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే



**అక్షర విజేత: చిగురుమామిడి :**

సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి,అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతి రావు పూలే అని ఎంపీపీ కొత్త వినీత, జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ లు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతిని యువ ప్రతిభ యూత్ అధ్యక్షుడు సుధగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రచయిత,కవి,మేధావి జ్యోతిరావు పూలే అని అన్నారు. ఉల్లంపల్లి గ్రామంలో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విగ్రహాలను స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సుధగోని శ్రీనివాస్ గౌడ్ ను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,బంక చందు,దాసరి ప్రవీణ్ కుమార్ నేత, టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి,వీరన్న యాదవ్,పూదరి వరప్రసాద్, పెరుమాండ్ల నర్సాగౌడ్, గంప శ్రీనివాస్, పచ్చిమట్ల రవీందర్, పచ్చిమట్ల శ్రీనివాస్, కానవేని శివకుమార్, కొలిపాక పవన్, సుధగోని దినేష్, గడ్డం రమేష్, నాంపల్లి తిరుపతి, చీమూర్తి సంపత్, కొత్త మధు, బల్లు లక్ష్మణ్, బైరి జగదీశ్, అలువల శంకర్, కొత్త తిరుపతి, చీమూర్తి తిరుపతి, బండారి సాగర్, బుర్ర శ్రీలత, ఎనగందుల సాధిక, కోల హరిణి, నర్సింగోజు పద్మ, కొతపల్లి సుజాత, చీమూర్తి విజయలక్ష్మి, కొత్తపల్లి సుజాత, కొత్తపల్లి సంపత్, సుధగోని రామస్వామి, కానవేని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మంథని మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో లో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**అక్షరవిజేత మంథని ప్రతినిధి :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవకారుడు, దేశంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్దరణకు కృషిచేసిన మహనీయులు మహత్మా జ్యోతిరావుపూలే గారి జయంతోత్సవ సందర్భంగా గుంజపడుగు లో పూలే విగ్రహానికి పూల మాల వేసిన బీజేపీ మంథని మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చిదురాల మధుకర్




రెడ్డి,మండల కోశాధికారి ఎల్కా సదానందం, భూత్ అధ్యక్షుడు మణుగు కొమురయ్యా, బూడిద విష్ణు వర్ధన్, విరబోయిన తిరుపతి, కసిపేట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ కుటుంబానికి చిన్నన్న భరోసా..

-మూడు లక్షల ఆస్తి నష్టం

-కుటుంబానికి తృతీయ తప్పిన ప్రమాదం

-కుటుంబానికి భరోసా



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :**

వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన షార్ట్ సర్క్యూట్తో మూడు లక్షల విలువైన వస్తువులు దగ్ధం కావడంతో దిక్కుతో ఉన్న కుటుంబానికి రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి భరోసా అందించారు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి షార్ట్ సర్క్యూట్ జరిగిన స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిటీలో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు ప్రమాదం గురించి ఆరా తీశారు తక్షణమే ఆస్తి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని కోరారు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదేశించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం అందించి భరోసా ఇచ్చారు వారి వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణయ్య పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుమార్ కాంగ్రెస్ నాయకులు జిల్లా జనార్ధన్ భాస్కర్ రాగి వేణు బాబా వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com

# ఘనంగా రంజాన్ పర్వదినోత్సవ వేడుకలు



అక్షర విజేత మరిపెడ :
మరిపెడ మున్సిపాలిటీ లో బీఆస్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ ఇంట్లో సేమియా విందుకు హాజరైన జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు లు రంజాన్ పర్వది నోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా బీ ఆర్ యస్ మైనార్టీ నాయకులు లతీఫ్ ఇచ్చిన విందు లో పురపాలిక కౌన్సిలర్ లు పానుగోతు వెంకన్న, కిషన్, వస్రం, గణేష్, హాతి రాం, పద్మశాలి సంఘము మండల అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర్గి లో ఘనంగా కుస్తీ పోటీ ల నిర్వహణ



అక్షర విజేత పిట్లం :
కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిల్లరీ గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. సందర్భంగా గ్రామ కమిటీ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా మా గ్రామంలో ఉగాది సందర్భంగా మూడు రోజులు పండుగ నిర్వహిస్తామని ప్రతి ఇంటి ఆడబిడ్డలకు పీల్చుకుంటామని కొత్త బట్టలు కట్టుకొని వివిధ ఆభరణాలు ధరించి పిండి వంటలు రకరకాల వంటలు చేసుకుని గ్రామదేవతలకు నైవేద్యాలు బోనాలు సమర్పించి ఎడ్లబండ్లతో ప్రదక్షిణ ఆటపాటలతో చిన్నలు పెద్దలు మహిళలు ఘనంగా నిర్వహించి మరుసటి రోజున కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు పక్క రాష్ట్రాల నుండి కర్ణాటక మహారాష్ట్ర సరిహద్దు రాష్ట్రాలు నుండి మల్లయోధులు పాల్గొన్నారు ఆఖరి కుస్తీకి 4100 రూపాయలు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్ద దవులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు




అక్షర విజేత పిట్లం :
రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా ఒకరినొకరు అలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుని ఘనంగా నిర్వహించుకున్నారు కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఉపవాసంతో దర్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకుని ఆలింగనం చేసుకొని ఘనంగా రంజాన్ పండుగ జరుపుకున్నారు.

## మంథని మున్సిపల్ నూతన కౌన్సిల్ పాలక వర్గం మేడారం లో మొక్కులు



అక్షరవిజేత మంథని ప్రతినిధి :
మంథని మున్సిపల్ నూతన కౌన్సిల్ పాలక వర్గం మొక్కులో భాగంగా మహిమాన్విత శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి జంపన్న వాగు తో పాటు సమ్మక్క – సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజుల గద్దెలను దర్శించి మొక్కులను తీర్చుకొని, దేవాలయ పూజారులు ఇచ్చిన ఆశీర్వచనం తీసుకొని అమ్మవారి శేష వస్త్రం మరియు ప్రసాదం స్వీకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ మరియు పాలక వర్గ సభ్యులతో పాటు మంథని సీనియర్ పాత్రికేయులు శ్రీ కొమురోజు చంద్ర మోహన్, ఇనుముల సతీష్,మాజీ ఉపసర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# మనువాదాన్ని ఓడిద్దాం... రాజ్యాంగాన్ని గెలిపిద్దాం

-మహనీయులు అంబేద్కర్ పూలే బాటలో నడుద్దాం: కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :
కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంగం ఆధ్వర్యంలో సామాజిక చైతన్య యాత్ర సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో రాజ్యాంగం, రిజర్వేషన్లు రక్షణ కోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతివెల మాణిక్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులను స్మరించుకునే నెల అని వారు చేసిన పోరాటాలను, వారు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే విద్యా కోసం, మహిళా జాతి విముక్తి కోసం కృషి చేశారని అన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష, అంటరానితనంపై అసమాన తలపై పెద్ద ఎత్తున పోరాటం చేసిన యోధులని, దేశానికి రాజ్యాంగం అందించిన దేశాన్ని మార్చిన మహోన్నత వ్యక్తిని అన్నారు. వారి జయంతులు ఘనంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. మనువాదుల కుట్రల నుండి దేశాన్ని రక్షించుకోవాలని, రిజర్వేషన్లు కాపాడుకోవాలని, ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవాలని, మనువాదాన్ని ఓడించాలని, రాజ్యాంగాన్ని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి మనువాదం ఒక ముప్పుగా మారిందని, అందుకే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి మతతత్వవాదులకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, ఏపీ జిల్లా కార్యదర్శి బి ప్రవీణ్, దాస్, జిల్లా కమిటీ సభ్యులు మోసప్ప, చంద్రశేఖర్, సిఐటియు నాయకులు సతీష్, న్యాయవాది ధ్యాని, భీమ్సేన్, బాబురావు, అర్జున్, శివాజీ, ప్రశాంత్, విజయ్, నవీన్, కృష్ణ, వినోద్, రాజశేఖర్, జైపాల్, మారుతి, నర్సింలు, రాజకుమార్, సంజీవ్, నిరంకర్, రాకేష్, సచిన్, రఘు, బాబురావు, నారాయణ, శంకర్, భీమ్ వంశీ, నిఖిల్, సూరి, బాలాజీ, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

-నగరంలో రంజాన్ పండుగ సందడి
-కిటకిటలాడిన ఈద్గాలు
-ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు గురువారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. శాంతి సామరస్యాలకు ప్రతీక అయిన రంజాన్ పండుగను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు. ప్రతీ యేటా ఈద్ ప్రార్థనలతో కోలాహలంగా దర్శనమిచ్చే ఈద్గాలు ఈ సంవత్సరం కూడా రంజాన్ సందర్భంగా కోలాహలంగా మారాయి. ఈద్గాలు, మసీదుల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలతో కోలాహలంగా ఈద్గాలు ఉదయం నుంచి మారాయి గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈద్–ఉల్–ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడ చూసిన సందడి వాతావరణం కనిపించింది. నూతన వస్త్రాలను ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక ప్రార్థనలను ముస్లింలు అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసం అంతా కఠిన నియమాలతో ఉపవాస దీక్ష పాటించిన ముస్లిం సోదరులు బుధవారం నెలవంక కనిపించడంతో గురువారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న కచియ మసీదులో ఉదయం 8 గంటల నుంచి, జిల్లా ప్రాంగణంలో గల జామా మసీదులో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి, సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవచనాలు ఖురాన్ పఠనం చేశారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ కుటుంబ సభ్యులకు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులచే ప్రత్యేక వంటకాలు పాయసం షీర్ కుర్మా విందు ఏర్పాటు చేశారు. రంజాన్ రోజు ప్రత్యేకంగా పేద ప్రజలకు దానధర్మాలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని భావించి కొందరు ముస్లింలు పేదవారికి బట్టలు, బియ్యం దానం చేశారు. జాక్త్ పేరిట ప్రతి సంవత్సరం పేదవాళ్లకు బట్టలు నిత్యావసర సరుకులు దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. నెల రోజుల పాటు ప్రతి రోజు దానధర్మాలు చేయడం వల్ల తెలియక చేసిన పాపాలు తొలగిపోతాయని సంపూర్ణ దైవదర్శనం సిద్ధిస్తుందని ముస్లిం సోదరులు విశ్వసిస్తారు. ఉపవాస దీక్షను విరమించి, ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఎన్నడూ లేని విధంగా ఈసారి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలో సామూహిక ప్రార్థనలతో సందడిగా మారింది. రంజాన్ మాసం భక్తి శ్రద్ధలతో ముగిసింది. ప్రార్థన మందిరాలు కళకళలాడాయి. జిల్లాలో ఈద్గాలు మసీదులు భక్తుల తాకిడి తో ఉదయం నుండి సందడిగా మారాయి. ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి, సుగంధం పన్నీరు పూసుకొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. షీర్ కుర్మా తదితర వంటకాలు ఆరగిస్తూ, కుటుంబ సభ్యుల మధ్య రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. వీధుల వెంట అలాయ్ బలాయ్ తీసుకోవడంతో రంజాన్ పండుగ సందడిగా మారింది. జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరిపారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహనాల తనిఖీలు

అక్షర విజేత సిద్దిపేట :
ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు మాట్లాడుతూ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిర్వహణ గురించి, ఎన్నికల కోడ్ తెలిపారు. వాహనదారులు కూడా అమల్లో ఉన్నందున 50 వేల కంటే పోలీస్ శాఖకు సహకరించాలని ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని సూచించారు. ఓటర్లను ప్రభావితం వెళ్లకూడదని సూచించారు. ఎవరైనా చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ అత్యవసరంగా డబ్బులు తీసుకొని వెళితే ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా సంబంధిత ఆధారాలు తప్పకుండా జరగకుండా తనిఖీలు నిర్వహించడం వెంబడి ఉంచుకోవాలని సూచించారు. జరుగుతుందన్నారు.

# భూంపల్లి గ్రామంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో :
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భారత ప్రథమ సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు భూంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గైని సుద్దాల సూర్య ప్రకాష్ మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలంతో పాటు విద్య వికాసాన్ని అందరికీ చేరావేయాలని దేశంతో పాటు మహిళా ఉద్ధరణకు కృషి చేసినాడు దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను కల్పించడానికి సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేశారు స్వయంగా తన భార్యకు విద్యను నేర్పి పూణేలో 1848లో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించాడు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా నిర్మించాడు అమెరికా స్వతంత్ర పోరాటం అతని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వం విలువైన స్వేచ్ఛ సమానత్వం మానవత్వం గురించి ఆలోచింపజేసింది సత్యశోధక సమాజ నివేదిక ద్వితీయ రత్న చత్రపతి శివాజీ వంటి ముఖ్య రచనలు చేసినాడు తన అప్రమిత్రుడైన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే బిసి మాలి కులానికి చెందిన వాడు కావడంతో కులం వివక్ష గురయ్యాడు ఆనాటి నుంచి బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా వేదాలను పవిత్రంగా భావించడాన్ని పూలే వ్యతిరేకించాడు విగ్రహారధనను అందించాడు స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షను వ్యతిరేకించడం తోపాటు ఐక్యమత్యంతో కూడిన సమానత్వం సమాజాన్ని ఆశించాడు 1853లో వితంతు మహిళల అనాధ శిశువుల కోసం సేవాసదన్ ను ప్రారంభించాడు ఈ తరుణంలో ఒక భారతీయ హిందువు ఒక సంస్థను ప్రారంభించడం అదే మొదటిసారి 1869 లో తన ఇంటి దగ్గర ఉన్న స్థానాల తొట్టి వద్ద స్థానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆధునిక భారతదేశంలో కులం గురించిన సిద్ధాంతాన్ని రూపొందించిన వ్యక్తి జ్యోతిరావు పూలేని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సంగయ్యడ భాస్కర్ బండ రాజేందర్ గద్దల రాజు మొగ్గం నవీన్ బండ రాజనర్స్ దేవి రవి కె హరిబాబు కాజీ పురం బన్నీ దేవి రాహుల్ యోగేష్ కాజీపురం గద్దల గణేష్ గైని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలె

-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి
- ఏఐసిసిస్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలె వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలె బలహీన వర్గాల అభివృద్ధి కోసం, సామజిక చైతన్యం కోసం ఎంతో కృషి చేశారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు సతీష్ మాదిగ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఓబీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, మైనారిటీ నాయకులు ఖమ్మర్ మియా, అక్తర్, హనీస్, ,మండల అధ్యక్షులు నారాయణ, పెంటన్న,జిల్లా నాయకులు కృష్ణ, రాగి వేణు, రామేశ్వర్ రెడ్డి, పాండురావు, మెంటంపల్లి రాములు, పరుశరామ్, వీణాచారి ,చీర్ల జనార్ధన్, జానంపేట నాగరాజు, వెంకటేష్,భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, బాబా, అసిఫ్, ప్రవీణ్ రెడ్డి, దిలీప్,గడ్డం వినోద్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్షయ్, బొడ్డుపల్లి నరసింహ, చరణ్,సందీప్,నాగార్జున, మహేష్ గడ్డం వినోద్ యాదవ్

## మహాత్మా జ్యోతి పూలే ఆశయాలను సాధిద్దాం - అర్బన్ ఎమ్మెల్యే



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
మహాత్మా జ్యోతి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు సాదించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినాయక నగర్ విగ్రహాల పార్కు వద్ద సామజిక తత్త్వవేత, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పులే 198వ జయంతి కార్యక్రమనికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ ప్రగతి యాత్రలో వెనుకబడటానికి, వందల సంవత్సరాలు విదేశీయుల పాలనలో మ్రాగ్గడానికి, మూఢచారాలు ప్రబలడానికి కారణం ప్రజల్లో జ్ఞానం లేకపోవడమే అని గుర్తించి సమాజంలో అందరిని విద్యావంతులను చేయాలనేవిషయంలో శ్రద్ద వహించకపోవడమేనన్న విషయాన్నీ గ్రహించి జ్యోతిరావు పులే తన జీవితం అంత బడుగు బలహీన వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్య నేర్పించడానికి జీవితాన్ని అంకితం చేసారని అన్నారు.సత్యశోదక్ సమాజ్ ద్వారా సమాజంలో అసమానతలను, మూఢ నమ్మకాలను రూపుమాపడానికి పోరాటం చేసారని,జ్ఞానం లేకుంటే గౌరవం లభించదని, శిక్షణ లేకుంటే సమాజంలో సంస్కరణ సాధ్యం కాదని, స్త్రీలను విద్య అందించాలన్న సంకల్పంతో మొదట తన భార్య సావిత్రిభాయ్ కీ విద్య నేర్పిచి పూణే నగరంలో మొదటిసారిగా బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించాడని ఆంగ్లప్రభుత్వం పేదప్రజల కొరకు ఉచితంగా చదువు చెప్పించే ఏర్పాటు చేసి, వారి అజ్ఞానాన్ని, పేదరికాన్ని తొలగించవలసి ఉందని, ప్రజలు సుఖంగా, సంతృప్తిగా జీవించేటట్లు చూసుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని, బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిన మహనీయులు పులే అని పులే దంపతులు ఇరువురు సమాజంలో అసమానతలు, కుల వ్యవస్థ నిర్ములనకు పోరాటం చేస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు గర్భిణీలకు అండగా, అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న మహనీయులు పులే దంపతులు అని సమాజం ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన, సంఘ బహిష్కరణలు చేసిన చివరికి తండ్రి కూడా ఇంటినుండి వెళ్లగొట్టిన వనవాసనికి రాముని వెంట సీతలా పులే వెంట సావిత్రి భాయ్ భర్త లక్షసాధనలో తోడుండి ఈ దేశానికి మొదటి పంతులమ్మ అయ్యి వారి జీవితాన్ని పూర్తిగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి,సమానత్వం కోసం పాటుపడటం జరిగిందని అందుకే జ్యోతిరావు పులే మహాత్ములు అయ్యారని కాబట్టి వారి ఆశయ సాధనలో మనందరం నడవలసిన అవసరం ఉందని కాబట్టి ఆ మహనీయుని జయంతి సందర్బంగా ప్రజలందరి అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాత్మా పులే ఆశయాలను సాధిద్దాం అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ , రాజు, నాగరాజు గిరిబాబు నరేష్ రాజ్ కుమార్,కిషోర్ నరేష్ సురేష్ నందకిషోర్, దండు శ్రీకాంత్, పండు ప్రవీణ్, మారుతి, భూమేష్, భాస్కర్, కృష్ణ, సాయి, శ్రీనివాస్, మఠం పవన్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by B.ANILKUMAR, H. No. 2-6 Tharigoppula, Jangoan Dist. - 506224, Telamgana State published at DAIWIK PUBLICATION pvt Ltd. printed at SNEHITHA PRINTERS H.NO. 2-6, Tharigoppula, Jagoan Dist- 506224 Telangana State Editor: B.ANILKUMAR, RNI No.: TELTEL/ 2021/81079, Cell:7702866885 Email: vijethatelugudaily@gmail.com